teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 371 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 15 మే 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తాం

### రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన



హైదరాబాద్, మే 14 (తీన్మార్ న్యూస్): కొత్త రేషన్ కార్డుల జారీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు ఇచ్చేందుకు పరిమితి లేదని, అది నిరంతరం ప్రక్రియ అని అన్నారు. తెలంగాణలో విద్యుత్ కోతలు లేవని కొందరు కావాలనే చేస్తున్నట్లు ఉందన్నారు. రేపటి నుండి సచివాలయానికి వెళ్తానని పూర్తి స్థాయిలో పాలనపై ఫోకస్ పెడతానని చెప్పారు. ఎన్నికలకు ముందు సెక్రటేరియట్‌కు వెళ్తే విమర్శలు వస్తాయనే వెళ్లలేదని క్లారిటీ ఇచ్చారు. అత్యవసర అంశాలపై నిర్ణయాలకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అడ్డురాదని చెప్పారు. ప్రతి అంశాన్ని అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, ఏపీలో ఎవరూ అధికారంలోకి వచ్చినా ఇరురాష్ట్రాల సమస్యలను పరిష్కరించుకుంటామన్నారు. పొరుగు రాష్ట్రం కావడంతో వారితో సత్సంబంధాలు కొనసాగిస్తామని తెలిపారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు.

# అంచనాకు అందని ఓటరునాడి




## పెరిగిన ఓటింగ్ శాతంతో అందరిలోనూ ధీమా

## రాష్ట్రవ్యాప్తంగా 3శాతం వరకు పెరిగిన ఓట్లు

**ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించింది. గతంలో ఓటు వేసిన తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు నెలల క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది.**

తెలంగాణ బ్యూరో, మే 14 (తీన్మార్ న్యూస్): ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్ సరళిని బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. అయితే పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం

మిగతా 2 లో



## రాష్ట్రంలో ప్రారంభమైన టీఎస్ సెట్ దరఖాస్తుల ప్రక్రియ

### జులై 02 వరకు దరఖాస్తులకు గడువు

హైదరాబాద్, మే 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ కళాశాలల లెక్చరర్ పోస్టుల నియామకాల అర్హత కోసం టీఎస్ సెట్ నిర్వహిస్తోంది. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు.

**సబ్జెక్ట్‌లు:** జాగ్రఫీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్–అప్లికేషన్స్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎర్త్ సైన్స్, లైఫ్ సైన్సెస్, జర్నలిజం–మాస్ కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్, హిందీ, హిస్టరీ, లా, మ్యాథమేటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, తెలుగు, ఉర్దూ, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, సంస్కృతం, సోషల్ వర్క్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, లింగ్విస్టిక్స్.

**అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ (ఎంఏ, ఎంఎస్సీ, ఎంకాం, ఎంబీఏ, ఎంఎల్ఐఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంసీజే, ఎల్ఎల్ఎం, ఎంసీఏ, ఎంటెక్(సీఎస్ఈ, ఐటీ) ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** గరిష్ట వయోపరిమితి

మిగతా 2 లో



## వారణాసి నుంచి ఎంపీ బరిలోకి మోదీ

### నామినేషన్‌కు చివరి రోజున తన నామినేషన్ పత్రాల దాఖలు

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల నామినేషన్‌కు చివరి రోజున తన నామినేషన్ పత్రాలను దాఖలు చేసారు. ఈ నామినేషన్ సందర్భంగా తన వెంట యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో పాటు ప్రముఖ జ్యోతిష్య పండితుడైన జ్ఞానేశ్వర్ శాస్త్రి, బీజేపీ సీనియర్ కార్యకర్త బైద్యనాథ్ పటేల్ ఆయన వెంట ఉన్నారు. వీళ్లిద్దరు నరేంద్రమోదీ నామినేషన్ పత్రాలపై సాక్షి సంతకాలు చేసారు.**

న్యూ ఢిల్లీ, మే 14 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం 18వ లోక్ సభకు ఎన్నికల 7 విడతల్లో ఎన్నికలు జరగున్నాయి. ఇప్పటికే నాలుగు విడతల్లో 379 లోక్ సభ సీట్లకు ఎన్నికలు జరిగాయి. మరో మూడు విడతల్లో 164 పార్లమెంట్ సీట్లకు ఎన్నికలు మరో మూడో విడతల్లో జరగనుంది. మరోవైపు

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీని మే 20 వరకు పొడిగింపు

### ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు జారీ



న్యూ ఢిల్లీ, మే 14 (తీన్మార్ న్యూస్): భారత రాష్ట్ర సమితి నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడిషియల్ కస్టడీని మే 20 వరకు పొడిగిస్తూ ఢిల్లీ కోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ ఎక్సైజ్ పాలసీ

మిగతా 2 లో



## నెలాఖరుకల్లా దక్షిణాది అంతటా విస్తరించనున్న వర్షాలు

### ఉక్కపాతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు చల్లని కబురు

### ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాల పలకరింపు

**నెలాఖరుకల్లా దక్షిణాది అంతటా విస్తరణచివరి వారం నుంచే చిటపట చినుకులు. ఈ ఏడాది సాధారణ వర్షపాతమే రైతన్నలకు వాతావరణ శాఖ స్వీట్ కబురు ఉక్కపోత, వడగాలులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఈసారి కాస్త ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయని ఒక ప్రకటనలో వెల్లడించింది.**

తెలంగాణ బ్యూరో, మే 14 (తీన్మార్ న్యూస్):ఈనెల 19 కల్లా దక్షిణ అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం, నికోబార్ దీవుల్లోకి ప్రవేశిస్తాయని తెలిపింది. దీంతో నెలాఖరుకల్లా ఏపీ, తెలంగాణాలలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ ఏడాది సాధారణ వర్షపాతమే ఉంటుందని రైతులకు శుభవార్త వినిపించింది. దక్షిణ కర్ణాటక నుంచి వాయవ్య మధ్యప్రదేశ్ వరకు విస్తరించి

మిగతా 2 లో

## పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా

### ఇండియా, ఎన్డీఏ కూటమిలకు మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు

### దేశ రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

రాజన్న సిరిసిల్ల, మే 14 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ


మిగతా 2 లో



## ఈ నెల 21న తొమ్మిది మంది వీసీల పదవీ విరమణ

### ఈసీ అనుమతిస్తే వీసీలను నియమించనున్న ప్రభుత్వం

### సాధ్యపడని పక్షంలో ఐఏఎస్ అధికారులే ఇన్‌చార్జి వీసీలు



తెలంగాణ బ్యూరో, మే 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని పలు వర్సిటీ వీసీ పోస్టులు మే నెలలోనే ఖాళీకానున్నాయి. 21న తొమ్మిది వర్సిటీల వీసీలు పదవీ విరమణ చేయనున్నారు. మూడేండ్ల గడువు పూర్తికానుండటంతో ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, శాతవాహన, మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు తెలుగు, జేఎన్టీయూ, జవహర్‌లాల్ నెహ్రూ

మిగతా 2 లో

## హాస్టల్ కి సెలవులు ముగిసినా తెరుచుకోని మెస్‌లు

### ఆకలితో అలమటిస్తున్న యూనివర్సిటీ విద్యార్థులు

### వీసీ ఛాంబర్ ను ముట్టడించిన పిడిఎస్యు విద్యార్థులు

### వెంటనే మెస్ లు ఓపెన్ చేయాలని డిమాండ్ చేసిన విద్యార్థులు



.. వివరాలు 2లో



## అవకాశం వస్తే 100 శాతం ప్రధాని రేసులో ఉంటా

### పార్లమెంట్ ఎన్నికల్లో ఆశ్చర్యకరమైన ఫలితాలు రాబోతున్నాయ్

### దేశంలో మోదీ గ్రాఫ్ పడిపోయింది

### ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కేసీఆర్

.. వివరాలు 2లో



## జీఎస్టీతో చిన్న వ్యాపారులకు ఆర్థిక ఇక్కట్లు

### మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ విమర్శలు

.. వివరాలు 2లో

# అంచనాకు అందని ఓటరునాడి

## మొదటి పేజీ తరువాయి

ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని పరిగణనలోకి తీసుకొని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులకు చెప్తున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని అందుకున్నది. ఆరేడు స్థానాల్లో రాష్ట్ర పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైత న్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది.



ఐదు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్‌ల వద్ద మోహరించాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించాయి. సోమవారం మాత్రం అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్‌శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్ర సగటుకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం, పోలింగ్‌శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారనేది అంచనాకు అందడం లేదు. జాతీయ పార్టీలు రెండూ తొలి నుంచీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావనను, వాటి ఆశలను బీఆర్ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉన్నది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62.72 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఫలితాలు ఆశ్చర్యపరిచాయి. 2018లో రెండోసారి 88 అసెంబ్లీ స్థానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకున్నది. మొత్తం మీద ఈ పెరిగిన పోలింగ్‌శాతం రాష్ట్రంలోని కాంగ్రెస్‌కు, కేంద్రంలో మూడోసారి అధికారం కో సం పోటీపడుతున్న బీజేపీకి కలిసి వస్తుందా? లేదంటే, తెలంగాణ బీఆర్ఎస్‌కు కలిసివస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

## రాష్ట్రంలో ప్రారంభమైన టీఎస్ సెట్ దరఖాస్తుల ప్రక్రియ

### మొదటి పేజీ తరువాయి

లేదు. పరీక్ష విధానం: కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తారు. రెండు పేపర్లు ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు, పేపర్-2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు కేటాయించారు. పరీక్ష వ్యవధి మూడు గంటలు.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేది: 14.05.2024.
ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 02.07.2024
దరఖాస్తులో మార్పులకు చివరితేది: 28.07.2024, 29.07.2024.
హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రారంభం: 20.08.2024.
పరీక్ష తేదీలు: 28.08.2024, 29.08.2024, 30.08.2024, 31.08.2024.
పరీక్ష కేంద్రాలు: ఆదిలాబాద్, నిజామాబాద్, విజయవాడ, హైదరాబాద్, వరంగల్, కర్నూలు, కరీంనగర్, ఖమ్మం, తిరుపతి, మహబూబ్ నగర్, వైజాగ్, నల్గొండ.

## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీని మే 20 వరకు పొడిగింపు

### మొదటి పేజీ తరువాయి

2021-22కి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఆరో అనుబంధ ఛార్జిషీట్ పరిశీలనపై అవెన్యూ కోర్టులో వాదనలు జరిగాయి. ఎమ్మెల్సీ కవితపై ఈడీ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకోవడంపై సోమవారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే కేసుకు సంబంధించి 8 వేల పేజీల సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, కవితను ఈ సారి ఈడీ అధికారులు నేరుగా కోర్టుకు తీసుకురాకుండా వర్చువల్‌గా విచారణకు హాజరుపరిచారు. ఇదిలా ఉండగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ, ఈడీ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 6న కొట్టేసింది. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్లలో కవిత ఒక్కరని ఒకరని ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కవిత తరఫు న్యాయవాదులు కోరారు. అదేవిధంగా, మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ పొందే అర్హత ఆమెకు ఉందని బెయిల్ ఇవ్వాలని కోరారు. కానీ, దర్యాప్తు సంస్థ అధికారులు మాత్రం ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఇస్తే ఆమె సాక్ష్యులను ప్రభావితం చేస్తారని ఈ కేసులో ఆమె కీలక పాత్ర అని కోర్టుకు తెలిపారు. ఈ వాదనలు విన్న కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది.

## నెలాఖరుకల్లా దక్షిణాది అంతటా విస్తరించునున్న వర్షాలు

### మొదటి పేజీ తరువాయి

ఉన్న ద్రోణి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం వడగాలుల ప్రభావం ఉండదని, జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణలో మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. హైదరాబాద్‌లో నేడు, రేపు జల్లులు పడే అవకాశం ఉంది. భారత వాతావరణ శాఖ మే 17వరకు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో మంగళవారం మెరుపులతో కూడిన ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల విషయానికొస్తే, రాబోయే 48 గంటలపాటు ఆకాశం సాధారణంగా మేఘావృతమై తేలికపాటి నుండి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయి. వడగాల్పులు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించింది వాతావరణ శాఖ.

## అవకాశం వస్తే 100 శాతం ప్రధాని రేసులో ఉంటా

హైదరాబాద్, మే 14 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, తెలంగాన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవకాశం వస్తే 100 శాతం ప్రధాని రేసులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆశ్చర్యకరమైన ఫలితాలు రాబోతున్నాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ 12 లేదా 14 సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కనీసం 9 స్థానాల్లో మూడో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీకి ఒకటి లేదా రెండు సీట్లు మాత్రమే వస్తాయని జోస్యం చెప్పారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ 10 సీట్లు దాటదని అన్నారు. బీఆర్ఎస్‌కు 14 సీట్లు గెలిపిస్తే తెలంగాణ తడాఖా ఏందో దేశ రాజకీయాల్లో చూపిస్తానని కేసీఆర్ పేర్కొన్నారు. దేశంలో మోదీ గ్రాఫ్ పడిపోయింది. ఈసారి బీజేపీ 200 చేరుకోవడం కష్టమేనని చెప్పారు. కచ్చితంగా ప్రాంతీయ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని.. అలాంటి ప్రభుత్వానికి బీజేపీ లేదా కాంగ్రెస్ మద్దతు ఇవ్వాల్సి వస్తుందని అన్నారు. బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని చూసి గోబెల్స్ సిగ్గుతో చచ్చిపోతారని అన్నారు. పదేళ్ల మోదీ పాలన చెత్త అని జీడీపీ వృద్ధి 2014కి ముందు 6.5 శాతం ఉంటే మోదీ పదేళ్ల కాలంలో 5.8 శాతంగా ఉందని అన్నారు. లక్షల మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా కూడా బీఆర్ఎస్‌ను ఏం చేయలేరని అన్నారు.

## జీఎస్టీతో చిన్న వ్యాపారులకు ఆర్థిక ఇక్కట్లు

న్యూ ఢిల్లీ, మే 14 (తీన్మార్ న్యూస్): మోదీ ప్రభుత్వం నోట్ల రద్దు, జీఎస్టీ విధించి చిన్న వ్యాపారులను దారణంగా దెబ్బతీశారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. చిన్ని పరిశ్రమలను అన్నీ మూసి వేయించారు. మేం అధికారంలోకి రాగానే చిన్న వ్యాపారుల కోసం బ్యాంకు దర్వాజాలను ఓపెన్ చేస్తామన్నారు. జీఎస్టీని మార్చి ఐదు వేర్వేరు ట్యాక్సీలు ఉండవు. ఒకే పన్ను విధానం తీసుకొస్తామన్నారు. మహిళలు, యువత అకౌంట్లో ఏడాది లక్ష రూపాయల చొప్పున వేస్తామన్నారు రాహుల్ గాంధీ. నెలకు రూ. 8500 చొప్పున 12 నెలలపాటు ఏడాది మొత్తం ఈ డబ్బులు లబ్దిదారుని ఖాతాలో వేస్తామన్నారు. పేదవాడి చేతిలో డబ్బు ఉంటే కొనుగోలు శక్తి పెరుగుతుంది. తద్వారా భారత దేశంలో పరిశ్రమల అభివృద్ధి జరుగుతుందన్నారు. పరిశ్రమలు పెరిగితే యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌ను కూడా రద్దు చేస్తామన్నారు రాహుల్ గాంధీ. ఒక సైనికుడి పెన్షన్ వస్తుంది, మరొ సైనికుడి పెన్షన్ రాదు. ఈ విధానాన్ని మేం పూర్తిగా వ్యతి రేకిస్తున్నామన్నారు రాహుల్ గాంధీ.

## న్యాయవాదులపై కన్స్యూమర్ కోర్ట్ లో దావాలు వేయకూడదు

**వ్యాపారం, వాణిజ్యం వేరు.. వృత్తి వేరు..**

**న్యాయవాదుల పిర్యాదులపై స్పందించిన సుప్రీంకోర్టు**



న్యూ ఢిల్లీ, మే 14 (తీన్మార్ న్యూస్): న్యాయవాదులపై వినియోగదారుల న్యాయస్థానాలలో దావాలు వేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. లాయర్లు ఫీజు తీసుకొని కేసులు వాదిస్తుంటారని, దాన్ని వినియోగదారుల పరిరక్షణ చట్టం కింద సేవగా పరిగణించలేమని తెలిపింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు మంగళవారం తీర్పును వెలువరించింది. 2007 సంవత్సరంలో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు బెంచ్ తోసిపుచ్చింది. న్యాయవాదులు అందించే సేవలు వినియోగదారుల రక్షణ చట్టం 1986లోని సెక్షన్ 2 (ఓ) పరిధిలోకి వస్తాయని అప్పట్లో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తీర్పు ఇచ్చింది. వ్యాపారం, వాణిజ్యం వేరు.. వృత్తి వేరు.. వృత్తినిపుణుడి విజయంలో అతడి నియంత్రణలో లేని చాలా అంశాలు కలగలిసి ఉంటాయి అని తీర్పులో సుప్రీంకోర్టు ప్రస్తావించింది. వ్యాపారవేత్తలతో సమానంగా న్యాయవాదుల వంటిని ప్రొఫెషనల్‌ని చూడలేమని న్యాయస్థానం పేర్కొంది. వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం వైద్యులను బాధ్యులను చేయొచ్చని గతంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వర్సెస్ వీపీ శాంతన కేసులో తీర్పు వచ్చింది. దాన్ని పునస్సమీక్షించాల్సిన అవసరం ఉంది అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ త్రివేది తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా

### మొదటి పేజీ తరువాయి

శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. ఐదు నెలలు టైం పాస్‌గా నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు.
బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది.
పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయి. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు.
ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చింది. క్షేత్ర స్థాయిలో బాగాలేదు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు.
కేసీఆర్ పోరు బాటతో కార్యకర్తల్లో ఉత్సాహం, జోష్.
కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

## ఈ నెల 21న తొమ్మిది మంది వీసీల పదవీ విరమణ

### మొదటి పేజీ తరువాయి

ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీలు తమ బాధ్యతల నుంచి వైదొలుగుతారు. ఇక తెలంగాణ వర్సిటీ వీసీని ఆయా పదవి నుంచి తొలగించగా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఇన్‌చార్జి వీసీగా కొనసాగుతున్నారు. వీసీల పదవీకాలం ముగియనుండటంతో గత జనవరిలోనే ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం పది వర్సిటీల వీసీ పోస్టులకు 1,382 దరఖాస్తులొచ్చాయి. 312 మంది ఆశావహులు ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు అందజేశారు. ముగ్గురు సభ్యులతో కూడిన సెర్చ్ కమిటీ ఈ దరఖాస్తులను పరిశీలించి ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లను ప్రభుత్వం ద్వారా గవర్నర్ పరిశీలకు పంపిస్తుంది. సెర్చ్ కమిటీలు వేయాల్సిన తరుణంలో రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడంతో ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ నెల 13న ఎన్నికల పోలింగ్ ముగిసింది. పోలింగ్ ముగిసిన తర్వాత సెర్చ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని సర్కారు భావిస్తున్నది. ఇందుకు ఎన్నికల సంఘం అనుమతి కోరనున్నది. సెర్చ్ కమిటీ సమావేశాల నిర్వహణ, వీసీల నియామకానికి ఈసీ అనుమతి కోరనున్నట్టు విద్యాశాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఇందుకు ఈసీ అనుమతిస్తే ఈ నెల 21లోపు వీసీలను నియమించాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉన్నది. ఇది సాధ్యపడని పక్షంలో ఐఏఎస్ అధికారులను ఇన్‌చార్జి వీసీలుగా నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

**యూనివర్సిటీ వారిగా దరఖాస్తులు**

ఉస్మానియా : 193
కాకతీయ : 149
పాలమూరు : 159
శాతవాహన : 158
మహాత్మాగాంధీ : 157
బీఆర్ అంబేద్కర్ : 208
పొట్టి శ్రీరాములు తెలుగు : 66
జేఎన్టీయూ : 106
జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ : 51

## హాస్టల్‌కి సెలవులు ముగిసినా తెరుచుకోని మెస్‌లు





హన్మకొండ కేయు, మే 14 (తీన్మార్ న్యూస్): పిడిఎస్యు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వీసీ ఛాంబర్ ను మంగళవారం ముట్టడించడం జరిగింది. యూనివర్సిటీకి ప్రకటించిన సెలవులు ముగిసి హాస్టల్ కి వచ్చిన విద్యార్థులకు ఈ రోజు ఉదయం నుండి మెస్ లలో భోజన సదుపాయం కల్పించాల్సి ఉంది.. కానీ కల్పించకపోవడంతో విద్యార్థులు వీసీ ఛాంబర్ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్యు కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షకార్యదర్శులు ఉడుత గణేష్, మర్రి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్ తెరిచిన మెస్ తెర్వకపోవడం సిగ్గుచేటు అని విద్యార్థులు ఆకలితో కాలి కడుపులతో అలమటిస్తున్న యూనివర్సిటీ అధికారులు నిమ్మకు నీరేత్తనట్లు వ్యవహారిస్తుండటం సిగ్గుచేటు అని, వేంటనే మెస్ ను తెరచి విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా రిజిస్టర్ మల్లారెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ వేంటనే మెస్ ను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాజు, సురేష్,రాధికా, రవలి,లాస్య, రేణుక, సిరి ప్రియాంక, ప్రవలిక, సుజిత, కల్పన,లావణ్య లతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

**విద్యార్థుల ఆందోళనతో స్పందించిన అధికారులు**

మెసే లు ఓపెన్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేయడంతో కళ్ళు తెరిచిన అధికారులు మంగళవారం సాయంత్రం మెస్ ఓపెన్ చేయడం జరిగింది. కాగా హాస్టల్స్ లో ఉన్న విద్యార్థులు ఈ పూటకి భోజనం చేయడం జరిగింది. ఐనప్పటికి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన అధికారుల తీరు పట్ల పలువురు విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాలు విమర్శలు చేస్తున్నారు.

## రైతులకు ఒకేసారి రుణ విముక్తి కల్పిస్తాం : సీఎం రేవంత్

**రేషన్ షాపుల్లో సన్నబియ్యంతోపాటు మరికొన్ని సరుకులు**

**ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**

**లోక్ సభ ఎన్నికలపై చిట్ చాట్ లో సీఎం రేవంత్ వాఖ్యలు**



హైదరాబాద్, మే 14 (తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీపై ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. %ూాదీజ% మీటింగ్ పెట్టి రైతుల రుణాలకు సర్కార్ గ్యారంటీ ఇస్తుందని చెప్పారు. రైతులకు ఒకేసారి రుణ విముక్తి కల్పిస్తామన్నారు సీఎం. మంగళవారం లోక్ సభ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్ చేశారు. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు రేవంత్. కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామన్నారు. అఖిలపక్షం పెట్టి..రైతుల సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యంతోపాటు మరికొన్ని సరుకులు ఇచ్చే ఆలోచన చేస్తున్నామన్నారు రేవంత్ రెడ్డి. రేపటి నుంచి పూర్తిస్థాయిలో పరిపాలనపై దృష్టిపెడతానన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలు కానుండటంతో సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫాం పంపిణీపై సమీక్షిస్తానన్నారు రేవంత్.

## వారణాసి నుంచి ఎంపీ బరిలోకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

### మొదటి పేజీ తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి పోటీ చేస్తోన్న వారణాసి సహా 57 లోక్ సభ నియోజకవర్గాలకు జూన్ 1న పోలింగ్ జరనుంది. ఇప్పటికే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇప్పటికే మోడీ ఎన్నికల నామినేషన్‌కు సంబంధించిన వారణాసిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఇప్పటికే ఆయన రెండు సార్లు దేశంలో ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన వారణాసి నియోజవర్గం నుంచి భారీ మెజారిటీలో లోక్ సభలో అడుగుపెట్టారు. సోమవారం వారణాసి చేరుకొని హిందూ బెనరాస్ విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు భారతరత్న మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి పూల మాల వేసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం నామినేషన్ దాఖలకు ముందు ఆయన కొన్ని కిలో మీటర్ల మేర వారణాసిలో రోడ్ షో నిర్వహించారు. ఈ అంతకు ముందు వారణాసిలో పలు పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. కాశీ విశ్వనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్డీయే నేతలు భారీగా హాజరు కానున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మోదీ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2001 నుంచి 2014 వరకు గుజరాత్ సీఎంగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత 2014 సార్వత్రిక ఎన్నికల్లో విజయం తర్వాత ప్రధాన మంత్రిగా తొలిసారిగా లోక్ సభ పోటీ చేసి గెలిచారు. ఇక 2019లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి రెండోసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. గత ఎన్నికల్లో ఈయన 63.62 % ఓట్ల భారీ మెజారిటితో గెలిచారు. ఆయన తన సమీప ప్రత్యర్థి శాలిని యాదవ్ పై 6,74,664 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2024లో ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎక్కువ సీట్లు గెలిస్తే మూడోసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశాలున్నాయి. ఒకవేళ మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని అయితే కాంగ్రెస్ యేతర తొలి ప్రధాన మంత్రిగా పలు రికార్డులు ప్రధాన మంత్రి మోదీ పేరిట నమోదు కానున్నాయి. ఏడు విడతల ఎన్నికల తర్వాత జూన్ 4న 543 లోక్ సభ స్థానాలకు ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. అందులో ఎక్కువ సీట్లు ఎవరు గెలిస్తే వారే తదుపరి ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఇప్పటికే పలు సర్వే ఏజెన్సీలు మరోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే తిరిగి అధికారంలోకి వస్తుందని చెబుతున్నాయి. అంతేకాదు నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం గ్యారంటీ అని అన్ని సర్వేలు ఘోషిస్తున్నాయి. ఇక్క కాంగ్రెస్ పార్టీ ఉత్తర ప్రదేశ్ అజయ్ రాయ్‌ను పోటీ చేస్తున్నాడు. 2014, 2019 సాధారణ ఎన్నికల్లో మోదీపై పోటీకి దిగిన అజయ్ ఓటమి పాలయ్యారు. అదే విధంగా రాజస్తాన్‌కు చెందిన కమెడియన్ శ్యామ్ రంగీలా కూడా వారణాసి నుంచి బరిలో ఉన్నారు. ప్రస్తుతం 18వ లోక్ సభకు ఎన్నికల 7 విడతల్లో ఎన్నికలు జరగున్నాయి. ఇప్పటికే నాలుగు విడతల్లో 379 లోక్ సభ సీట్లకు ఎన్నికలు జరిగాయి. మరో మూడు విడతల్లో 164 పార్లమెంట్ సీట్లకు ఎన్నికలు మరో మూడో విడతల్లో జరగనుంది. మరోవైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి పోటీ చేస్తోన్న వారణాసి సహా 57 లోక్ సభ నియోజకవర్గాలకు జూన్ 1న పోలింగ్ జరనుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# కేజ్రీ ‘వాల్ ‘ అవుతారా

సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మామూలుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుల్లో బెయిల్ దొరకడం అనేది అసాధ్యం.. కానీ కేజ్రీవాల్ కేసును స్పెషల్‌గా తీసుకొని మరీ బెయిల్ ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం.. జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. దీంతో తీహార్ నుంచి రిలీజ్ అయ్యారు కేజ్రీవాల్.. జైలుకు వెళ్లడానికి ముందే బీజేపీపై కత్తులు నూరారు కేజ్రీవాల్.. తనపై తప్పుడు కేసు నమోదు చేసి జైలుకు పంపారన్న కోపం పీక్స్‌లో ఉంది ఆయనకు.. అలాంటి కేజ్రీవాల్‌కు మళ్లీ బయటికి వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొనే చాన్స్ వచ్చింది. దీంతో ఇప్పుడు దేశ రాజకీయాల్లో మరింత స్పైస్ యాడ్ కానుంది. ఇక ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాంలో అరెస్ట్ అయ్యి, మధ్యంతర బెయిల్‌పై తీహార్ జైలు నుంచి విడుదలైన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాజాగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే 10 గ్యారంటీలను ప్రకటించారు కేజ్రీవాల్. ఆదివారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆప్ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 24 గంటల విద్యుత్, ఉచిత విద్య , ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదాతో సహా పలు హామీలను ఇచ్చారు. భారత సరిహద్దు వెంబడి చైనా ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. తాను జైలులో ఉన్నందున ఈ పది హామీల ప్రకటన ఆలస్యమైందని కేజ్రీవాల్ అన్నారు. దేశంలో ఇంకా ఎన్నికలు మిగిలి ఉన్నాయన్నారు. ఈ హామీలపై తాను ఇతర ఇండియా కూటమి భాగస్వాములతో చర్చించలేదని.., అయితే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని కేజ్రీవాల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలు అమలయ్యేలా చూస్తానని హామీ ఇస్తున్నానని కేజ్రీవాల్ అన్నారు. ముందుగా రాబోయే ఎన్నికల్లో కేజ్రీవాల్ ఎఫెక్ట్ ఏ మేరకు ఉంటుందో చూద్దాం.. మామూలుగా కేజ్రీవాల్ ఎఫెక్ట్ ఉన్న రాష్ట్రాల లిస్ట్‌లో ఫస్ట్ ప్లేస్‌లో ఉండేది ఢిల్లీ.. ఆ తర్వా పంజాబ్, హర్యాణా? ఇక రాజస్థాన్, గోవాలో ఉన్నా.. అది చాలా తక్కువ.. సో మూడు రాష్ట్రాల్లో కేజ్రీవాల్ ఎఫెక్ట్ ఎక్కువే అని చెప్పాలి. ఇప్పటికే ఈ మూడు రాష్ట్రాల్లో ఆప్ జోరుగా ప్రచారం చేస్తుంది. ఇప్పుడా జోరు మరింత పెరగనుంది. ఢిల్లీలో కాంగ్రెస్‌తో ఆమ్ ఆద్మీ పార్టీ పొత్తు పెట్టుకుంది. ఇండియా కూటమిలో భాగంగా దేశ రాజధానిలోని ఏడు సీట్లలో ఆప్ నాలుగు.. మిగిలిన మూడు సీట్లలో కాంగ్రెస్ నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన రాజధానిపై ఫుల్ ఫోకస్ పెట్టనున్నారునెక్స్ట్ పంజాబ్.. ఇక్కడ 13 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ఇక హర్యాణాలో ప్రస్తుతం బీజేపీ అధికారంలో ఉంది. బట్ ఇప్పుడు కేజ్రీవాల్ ఎంట్రీతో ప్రచార స్టైల్ మారనుంది. అసలు కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చిన టైమింగ్ హైలేట్ అని చెప్పాలి. ఎందుకంటే ఆప్‌కు చివరి మూడు దశల పోలింగ్ చాలా ముఖ్యం.. మే 20, 25, జూన్ 1 వీటి పోలింగ్ ఉంది. ఢిల్లీ, హర్యానాల్లో ఆరో దశలో మే 25న.. ఆ తర్వాత పంజాబ్‌లో జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 2న ఆయన తిరిగి తీహార్‌కు వెళ్లనున్నారు. సో పర్ఫెక్ట్ టైమ్‌లో బెయిల్ వచ్చింది కేజ్రీవాల్‌కు..కేజ్రివాల్ ఇక స్టేజ్ ఎక్కినా.. రోడ్ షో నిర్వహించినా.. దాని ఇంపాక్ట్ అంతా ఇంతా ఉండదు. ఇకపై అటు మోడీని ఇటు బీజేపీని చీల్చి చెండాడటం ఖాయం. ఇప్పటికే ఆయన ఈ పనిని మొదలు పెట్టారు. మరి ఈ పరిణామాలను ఎదుర్కోనేందుకు బీజేపీ ప్రిపేర్డ్‌గా లేదా? అంటే ఉందనే చెప్పాలి.. ఎందుకంటే.. జైలు నుంచి కేజ్రివాల్ బయటకు వస్తే ఆయనే సెంటరాఫ్ అట్రాక్షన్ అవుతారని బీజేపీకి కూడా తెలుసు. ఇప్పుడు బీజేపీకి ఒక్కటే చాయిస్ ఉంది. అది కేజ్రీవాల్ ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం.. ఎట్ ది సేమ్ టైమ్.. ఆయన జైలు నుంచి వచ్చాడు.. మళ్లీ జూన్ 2న లొంగిపోవాలని సుప్రీం ఇచ్చిన ఆదేశాలను గుర్తు చేయడం.. బీజేపీ ఇదే టాపిక్‌పై ప్రచారం చేయనుంది. బట్ బీజేపీ ఈ స్ట్రాటజీని కేజ్రీవాల్ ఈజీగా ఓవర్‌కమ్ చేస్తారనిపిస్తోంది. ఎందుకంటే ఆయన ఓ మంచి వక్త.. ఆయన ప్రచార స్టైల్ విద్య, ఉద్యోగం అన్నట్టుగా ఉంటుంది. నేను సామాన్యుడిని.. సామాన్యుల కోసమే పని చేస్తా అన్నట్టుగా సాగుతుంది ఆయన ప్రచారం. రియాల్టీ ఎలా ఉన్నా.. ఈ మధ్య ఎన్నికల ప్రచారంలో ఇదే ట్రేండ్.. దీనికి ప్రజలు ఈజీగా కనెక్ట్ అయ్యే చాన్స్ ఉంది. అంతేకాదు.. ఈ ఎన్నికలను కేజ్రీవాల్ ఓ రెఫరెండంగా భావించే చాన్స్ ఉంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొని తీహార్ జైల్లో ఉన్నా కూడా.. ప్రజలు తనను ఓ వారియర్‌గా భావిస్తారన్న ఆశలో ఉన్నారు కేజ్రీవాల్.. అయితే దీనికి ఆన్సర్ అంత వెంటనే చెప్పలేము.. జూన్ 4 వరకు ఆగాల్సిందే..

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి

**– మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి**
**– చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్**



నకిరేకల్ ప్రతినిధి, మే 14(తీన్మార్ న్యూస్): వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు



కూనూరు సాయి కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు నకిరేకల్ పట్టణంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు హాజరయ్యారు. ఈ సమావేశానికి కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను కలసి శాలువాతో సన్మానించి, ఎమ్మెల్సీ హా గెలుపు కై కృషి చేస్తామని తెలిపారు. తీన్మార్ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు బక్కులు, కదారి దేవుడు, బొడ్డుపల్లి లింగయ్య, గోషిక వెంకటేష్, ఎండీ హిమామ్, రాపోలు శ్రీకాంత్, మేడి అంజి, బి.ఎన్. యాదవ్, రాపోలు నాగరాజు, గుర్రం లక్ష్మణ్, కదారి అభి, జెల్ల శ్రీనివాస్, ఎండీ. మోహిన్, జెల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఉత్తీర్ణులైన వికలాంగుల విద్యార్థులకి సువర్ణ అవకాశం

**– కార్పొరేట్ కళాశాలలలో ఉచిత అడ్మిషన్ లు**
**– షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నుండి ఎంపికలు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 14(తీన్మార్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, గురుకుల పాఠశాలలో చదివి 2024 మార్చి నెలలో పదవ తరగతి ఉత్తీర్ణులై 7.0 జీపిఏ నుండి 10 జీపిఏ వరకు గ్రేడ్ వచ్చిన ఎస్సీ, ఎస్టీ, ఈబిసి, మైనార్టీ లకు చెందిన వికలాంగుల విద్యార్థులకి 2024-25 విద్యా సంవత్సరం గాను కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్ ల కోసం ఈ నెల 15 తేదీ నుండి 30 తేదీ వరకు https://telanganaepass.cgg.gov.in లాగిన్ అయి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దీనికి కావాలసిన అన్ని ధృవీకరణ పత్రాలు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని, విద్యార్థులు తప్పని సరిగా అన్ని ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలని కోరారు. ఏదైనా సందేహాలు ఉంటే భువనగిరి జిల్లా కలెక్టరేట్, రూమ్ నెంబర్ 17 లోని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలియజేశారు.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీఒ పై చర్యలు తీసుకోవాలి

**– నిబంధనల ప్రకారం టిఎ, డిఎ చెల్లించాలన్నందుకు పోలీసుల బలప్రయోగం**
**– తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్**

గరిడేపల్లి, మే 14(తీన్మార్ న్యూస్): ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్), పెద్దపల్లి జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది. ఆర్డీఒ మరియు పోలీసులపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒ లకు రోజుకు రూ 600, ఒపిఒ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం. 691 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఒ, ఎపిఒలకు రూ. 3150/- లు చెల్లించగా, నారాయణఖేడ్ లో రూ. 2400/- మాత్రమే ఇచ్చారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఒ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు. నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఒ మరియు పోలీసులపై చర్య తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడేపల్లి నాయకులు రణబోతు ప్రభాకర్ రెడ్డి, ఎలక సైదిరెడ్డి, డిమాండ్ చేశారు

# పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కష్టం మరువలేనిది

**– కాంగ్రెస్ పార్టీకి తీర్పు పక్క...పాలమూరు ప్రజలు**
**– పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషినే మార్పు**
**– కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి 2లక్షలు మెజార్టీతో ఎంపీగా వంశీ చంద్ రెడ్డి గెలుపు**
**– అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్?తోనే సాధ్యం**
**– ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ**
**– మిగిలిన అన్ని గ్యారెంటీలను హామీలను అమలు చేస్తాం**
**– దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి, మే 14(తీన్మార్ న్యూస్): కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 2లక్షలు మెజార్టీతో ఎంపీగా వంశీ చంద్ రెడ్డి గెలుపు ఖాయమని, తీర్పు ఇచ్చిన ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కష్టం మరువలేనిదని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎండను, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అహర్నిశలు పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కాంగ్రెస్ పార్టీని ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మీ అందరి కృషి, పట్టుదల, మీ శ్రమ, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలవబోతున్నారని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చల్లా వంశీ భారీ మెజారిటీతో విజయం మార్పు పక్కా అని దీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు చేసిందేమి లేదని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నిరుద్యోగులకు ఉద్యో గాలకు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కల్పిం చలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి పక్క పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా ఇంటింట ప్రచారం చేస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారని కోరారు. ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రూ. 2 లక్షల రూపాయలు రుణమాఫీ, మిగిలిన అన్ని గ్యారెంటీలను హామీలను అమలు చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీతో కుమ్మక్కయినా కాంగ్రెస్ 2లక్షలు మెజారిటీతో పాలమూరు పార్లమెంట్ లో గెలుస్తుందన్నారు. అలాగే ఎన్నికల్లో మాకు సహకరించిన వివిధ తదితర పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఓటర్లను కోరారు. పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేక అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తుందని మండిపడ్డారు. దేవరకద్ర నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.



# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



ఆత్మకూర్, మే 14(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, గుంటిపల్లి గ్రామంలో ఎద్దుల పోలన్న కొట్టం దగ్గర మంగళవారం రోజు గ్రామానికి చెందిన అరుణ్ వాళ్ళ ఆవు ట్రాన్స్ఫారానికి తాకి ఆవు మృతి చెందింది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ట్రాన్స్ఫారానికి కంచె ఏర్పాటు చేయకపోవడం వల్లే మేతకు వెళ్ళిన ఆవు ట్రాన్స్ఫరానికి తాకి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సందర్భంగా ఆవు యజమాని అరుణ్ తీవ్ర దిగ్భ్రాంధానికి గురయ్యారు. కావున విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

# బేగంపేట వాగులో ధ్వంసమైన మిషన్ భగీరథ పైప్ లైన్

**– వృధాగా పోతున్న నీరు**



రాజాపేట, మే 14(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, బేగంపేట వాగులో బ్రిడ్జ్ నిర్మాణం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మంగళవారం మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అవడంతో నీరు అడ్డగోలుగా వృధాగా పోయింది. పరిస్థితిని కప్పిపుచ్చేందుకు ధ్వంసం అయిన పైప్ లైన్ వద్ద జెసిబి బకెట్ ను అడ్డుపెట్టారు. ఈ విషయంపై రేణిగుంట బేగంపేట గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు.

# కుంభ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు..



హైదరాబాద్: కుంభ ఎక్స్‌ప్రెస్‌లో మంగళవారం ఒక్కసారిగా పొగలు వ్యాప్తించాయి. వెంటనే రైలును నిలిపివేయడంతో ప్రయాణికులు భయాందోళనతో ట్రైన్ దిగి పరుగులు తీశారు. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్‌లోని త్రివేదిగంజ్ ప్రాతంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సుల్తాన్‌పూర్ నుంచి లక్నో వెళ్తున్న కుంభ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు చక్రాలకు ఒక్కసారిగా మంటలు, పొగలు వచ్చాయి. పోగలు వ్యాప్తి చెందడంతో అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే రైల్వే అధికారులకు సమాచారం అందించారు. దీంతో రైలు ఒక్కసారిగా నిలిచిపోయింది. రైలు ఆగిన వెంటనే భయాందోళనకు గురైన ప్రయాణికులు రైలు నుంచి దూకి బయటకు పరుగులు తీశారు. అనంతరం రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పొగను అదుపులోకి తెచ్చారు. సుమారు గంట తర్వాత రిపేర్ చేసి.. రైలును గమ్యస్థానానికి తరలించారు. ఈ సమయంలో రైలు నుంచి కిందకు దిగిన ప్రయాణికులు ఎండ వేడిమికి తల్లడిల్లిపోయారు. ఎండ తీవ్రత, రైలు చక్రాలు రాపిడి వల్లే మంటలు, పొగలు వచ్చాయని ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

# వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం..



హైదరాబాద్ : రైలు కిందపడి ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన వరంగల్ జిల్లా సంగెం మండల పరిధిలోని చింతపల్లి రైల్వే గేటు సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.... కుంటపల్లి గ్రామానికి చెందిన కలకొండ మహేందర్ మంగళవారం రైలు పట్టాల కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటన జరిగిన ప్రాంతంలో అతడి తల, మొండం వేరు వేరు భాగాలుగా పడి ఉన్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో మహేందర్ ఒంటిపై జీన్స్ పాయింట్, షర్ట్ ధరించి ఉన్నాడు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# అధికారుల తప్పిదం.....అగమైన రైతు కుటుంబం

**- చేసిన తప్పుకి రైతు బీమాకి అనర్హత**
**- కోర్టుకెక్కిన రైతు తల్లి**





**మృతుడి ఆధార్ కార్డు వివరాలు**




**పుల్లూరు నరోత్తం రెడ్డి. మృతి చెందిన రైతు (ఫైల్ ఫోటో)**

పెబ్బేరు, మే 14(తీన్మార్ న్యూస్): వ్యవసాయ అధికారుల తప్పిదంతో మరణించిన రైతుకు రైతు బీమా అందని సంఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో డాటా ఎంట్రీ లో తప్పులు జరగడంతో ఆ రైతు కుటుంబం ఐదు లక్షల బీమా ను కోల్పోయింది. వివరాల్లోకి వెళ్ళగా గుమ్మడం గ్రామానికి చెందిన పుల్లూరు నరోత్తం రెడ్డి (40) అనే రైతు అనారోగ్య కారణాలతో వైద్య చికిత్స పొందుతూ 29/10/2020 రోజున చనిపోయారు. చనిపోయిన రైతు పుల్లూరు నరోత్తం రెడ్డి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉంది. రైతు యొక్క నామిని పుల్లూరు వసంతమ్మ (76) అనారోగ్యంతో మంచం పట్టి ఉంది. ఆమె మందులు, ఆలనా, పాలన చూసి వారే కరువయ్యారు.



**మృతి చెందిన రైతు ఎస్ఎస్సి సర్టిఫికెట్ ప్రకారము పుట్టిన తేదీ**

కనీసం రైతు బీమాతోనైనా తన శేష జీవితాన్ని గడుపుదాం అనుకుంటే వ్యవసాయ అధికారుల తప్పిదం వల్ల నేటికి చనిపోయిన రైతు నామినీ పుల్లూరు వసంతమ్మకు బీమా రాకపోవడంతో అనేక ఆర్థిక కష్టనష్టాలకు ఆ కుటుంబం గురైంది. గతంలో పనిచేసిన ఏఈఓ డాటా ఎంట్రీ లో రైతు పుట్టిన తేదీని 01/07/1960 వేయడంతో ఇన్సూరెన్స్ వయస్సు పరిధి దాటి పోవడంతో రెగ్యులర్గా ఇన్సూరెన్స్ పాలసీ రెన్యువల్ కాలేదు. కానీ అతని అసలు ఆధార్, ఎస్ఎస్సి సర్టిఫికెట్ ప్రకారం 15/06/1980 వయసు 40 సంవత్సరాలు కూడా దాటలేదు. విషయంపై పలుమార్లు వ్యవసాయ అధికారులను సంప్రదించినప్పటికీ, సరైన విధంగా స్పందించకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు న్యాయపోరాటం ప్రారంభించారు. తమకు జరిగిన అన్యాయంపై వినియోగదారుల ఫోరంలో కేసు వేయగా ఆర్గ్యుమెంట్స్ జరిగి కేసు తీర్పు దశలో ఉందని మృతుని సోదరి తెలిపారు. తక్కువ సమయంలో డాటా ఎంట్రీ చేయండని ఉన్నతాధికారుల ఆదేశించడంతో సరియైనటువంటి పరిశీలన లేకుండానే ఇన్సూరెన్స్ పాలసీలు ఇష్యూ అవుతున్నాయి. కనీసం పాలసీదారులకైనా బాండ్లు పంపిణీ చేస్తే అందులో తప్పులను వారు గుర్తించి సరిచేసుకునే అవకాశం ఉంటుంది. ఇటువంటి ఏర్పాట్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితినీ రైతన్నలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 నుండి 70 కేసులు ఉన్నాయని సమాచారం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రైతు బీమా ఆ రైతు కుటుంబానికి అందకపోవడం చాలా బాధాకరమని, అన్నదాతలు అంటున్నారు. ఈ విషయంలో తప్పు ఎవరిది, బాధ్యత ఎవరు వహిస్తారు అని, ఇటు వ్యవసాయ అధికారులు, అటు అన్నదాతలు కోర్టు తీర్పు కోసం వేచి చూస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి రైతు బీమా ఉన్నటువంటి రైతుకు ప్రతి సంవత్సరము బీమా ప్రతిని అందిస్తే తప్పులు తిరగకుండా రైతు స్థాయిలోనే పరిస్థితిని చక్కదిద్దే ఏర్పాట్లు చేయాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.



**వ్యవసాయ అధికారులు తప్పుగా నమోదు చేసిన పుట్టిన తేదీ**

# దొంగలు బాబోయ్ దొంగలు

**- సెల్ ఫోన్లు, పర్సులు, బైకులు మాయం**
**- పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**
**- సీసీ కెమెరాలు, పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల డిమాండ్**




భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 14(తీన్మార్ న్యూస్): నిత్యం ముప్పై నుంచి నలబై వేల మంది ప్రయాణికులతో నిండి ఉండే భువనగిరి బస్ స్టేషన్లో దొంగల బెడద రోజు రోజుకు పెరిగి పోతుంది. నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో మహిళల రద్దీ ఎక్కువ అవడంతో దొంగలు, తమ పనిని సులువుగా చేసుకుంటూ పోతున్నారు. గత మూడు నెలల కాలంలోనే ముప్పై కి పైగా దొంగ తనాలు కేవలం భువనగిరి బస్ స్టేషన్ లోనే జరిగాయని తెలుస్తోంది. చాలా మంది బాధితులు పోలీసులకు పిర్యాదు చేయకుండానే వెళుతున్నారు. ప్రధానంగా పోలీసు స్టేషన్ అందుబాటులో లేకపోవడం, పిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకుంటారనే నమ్మకం లేకపోవడం, బస్ స్టేషన్ లో పోలీస్ ఔట్ పోస్ట్ లేకపోవడం వల్ల బాదితుల పిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. అద్దెల రూపంలో ప్రతి నెల పది లక్షల రూపాయిల ఆదాయం ఉన్నా, ఆర్టీసీ అధికారులు కనీసం ఇద్దరు హోం గార్డులను నియమించుకునే స్థితిలో లేరంటే, ప్రయాణికుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం అవుతుంది. జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్ స్టేషన్ లో కేవలం ఒకే ఒక్క సీసీ కెమెరా ఉండడం, అది కూడా పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం గమనార్హం



**ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరచాలి**

**- వినియోగదారులు సంఘం జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్**

భువనగిరి బస్ స్టేషన్ లో తగినన్ని సీసీ కెమెరాలు, పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి దొంగల బారినుండి ప్రయాణికులను రక్షించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. భువనగిరి బస్ స్టేషన్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రైవేటు వాహనాలు, ముఖ్యంగా ఆటోలు లోనికి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# యడవల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

కనగల్, మే 14(తీన్మార్ న్యూస్) మండలంలోని జి.యడవల్లి గ్రామంలో వేసవికాలం సందర్భంగా ఆ గ్రామ యూత్ ఆధ్వర్యంలో స్థానిక గ్రంధాలయంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేష్ హాజరై వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులకు, యువతకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం చాలా అభినందనీయమని యూత్ సభ్యులను కొనియాడారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ముచ్చపోతుల నరేష్, గ్రామ పంచాయతీ కారోబార్ జంగాల సురేష్, మాజీ అధ్యక్షులు పర్సనబోయిన స్వామి, కర్నాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఏర్పల స్వాతి రామ్, సోషల్ మీడియా కన్వీనర్ భోగరాజు శ్రీను, యూత్ కమిటీ సభ్యులు లింగస్వామి, హరిబాబు, మోహన్, మోహన్ బాబు, సురేష్,యూత్ ఫౌండర్ కోర్వి శ్రీనివాస్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిబిఎస్సి ఫలితాలలో జిల్లాల మొదటి స్థానం ఎం.వి.రామన్ హై స్కూల్




ఆత్మకూర్, మే 14(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో నేడు విడుదల చేసిన సీబీఎస్ఈ ఫలితాలలో వనపర్తి జిల్లాలో 97% మార్కులతో ఎం.వి.రామన్ హై స్కూల్ మొదటి స్థానం లో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి స్థానం రావడం చాలా గర్వకారణమని పేర్కొన్నారు. మా యొక్క ఉపాధ్యాయుల వల్లే ఇది సాధ్యమైందని, ఉత్తీర్ణతపరంగా చూసుకుంటే ఫలితాలు వెల్లడించారు. 484/500 మార్కులు సాధించిన ఆత్మకూరు విద్యార్థి ఎన్. శ్లోక, జిల్లా టాపర్ గా నిలిచిన శ్లోకను ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఫలితాలవారీగా చూసుకుంటే




1. ఎన్ శ్లోక 484/500
2. జి వాత్సల్య 473/500
3. పి దీపిక 471/500
4. ఈ ధనుష్ చంద్ర 469/500
5. ఏ నిహారి 467/500
6. కే హరికృష్ణ 464/500
7. సయ్యద్ రిహాన్ 464/500
8. వి అభిజ్ఞ 464/500
9. జి సాయి ప్రణీత్ రెడ్డి 462/500
10. డి ప్రణయ రెడ్డి 462/500
11. టీ దీపి 461/500.

# సిట్టింగ్ ఎంపీ సెల్వ రాజుకు సంతాపం: సిపిఐ

**- సెల్వ రాజు ఆశయాలు కొనసాగిద్దాం : గోదా శ్రీరాములు**




రాజాపేట, మే 14(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, బేగంపేట గ్రామంలో మంగళవారం సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా గోద శ్రీరాములు హాజరై ప్రసంగిస్తూ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు పార్లమెంట్ సభ్యులు సెల్వ రాజు గుండెపోటుతో మరణించారన్నారు. సెల్వ రాజు సాగునీరు కోసం కావేరి నది జలాలు మళ్లించాలని, బీడు భూములను సస్యశ్యామలం చేయాలని నాలుగు నెలలపాటు పాదయాత్ర కొనసాగించారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి స్పందించి ఆ పోరాటాల అనుగుణంగా కావేరి నది జలాలు ఆ ప్రాంతానికి తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచుటకు పోరాటాలు కొనసాగించి అనేక విజయాలు సాధించారని , నిరంతరం ప్రజా సమస్యల పరిష్కరించ నిమగ్నం అయ్యేవారన్నారు. నాలుగు పర్యాయాలు పార్లమెంట్లో పలు ప్రజా సమస్యలను లేవనెత్తడం కాకుండా దేశ సమగ్రత కోసం అనేక సూచనలు చేశారని అన్నారు. నాటి నేటి వరకు కూడా సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఒక మంచి నాయకున్ని కోల్పోవడం వలన తమిళనాడు రాష్ట్ర పార్టీ సమితి కి తీరనిలోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియపరుస్తున్నామన్నారు. నిబ్బరంతో ఆ రాష్ట్ర పార్టీ,కుటుంబ సభ్యులు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, చెడుదీపు రామస్వామి, మూల రామచంద్రం, జల్ల వెంకటయ్య, మూల రాములు, ఒగ్గు కరుణాకర్, గుర్రం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అరోరా కాలేజీ లో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు

**- ఎన్నికల పోలింగ్ యంత్రాలను భద్రపరిచిన అధికారులు**
**- భద్రత వలయంలో స్ట్రాంగ్ రూమ్**






భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 14(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ స్థానం లో సోమవారం నాడు జరిగిన ఎన్నికల్లో పోల్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో భద్రపరచారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోకి వచ్చే ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, ఇబ్రహీంపట్నం, జనగాం, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల కమిషన్ జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# మరణించిన తోటి స్నేహితుని కుటుంబానికి చేయూత



రాజాపేట, మే 14(తీన్మార్ న్యూస్): రాజాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలసి చదువుకున్న 1995 - 96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు తమ ఉదారతను, ఐక్యతను మంగళవారం మరోసారి చాటి చెప్పారు. ఇటీవల కాలంలో రేణిగుంట గ్రామంలో పూర్వ విద్యార్థి తంబునురి లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబానికి 1995 -96 ఎస్ఎస్సి బ్యాచ్ తరపున మిత్రులు అందరూ కలిసి తన కూతురు పేరు మీద 45 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసారు. అట్టి డిపాజిట్ పత్రాలను మృతుడు లక్ష్మణ్ కూతురు కు ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు అందజేసి మనోధైర్యాన్ని నింపారు. లక్ష్మణ్ కుటుంబానికి వీలైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని వారు చెప్పారు. 1995 - 96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఒక కుటుంబంలా కొనసాగుతూ శుభకార్యాలలో కలుస్తూ, ఆపద ఉన్న కుటుంబాలకు మనోధైర్యాన్ని అందిస్తూ వీలైనంత సహకారం సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ బ్యాచ్ విద్యార్థులను అన్ని పార్టీల నాయకులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు.

# రష్యాలో అపార్ట్ మెంట్ కూలి 13 మంది మృతి

రష్యా : రష్యాలోని బెల్గోరోడ్ సిటీలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఓ అపార్ట్ మెంట్ కూలిపోయి 13 మంది మృతి చెందారు. 20మంది వరకు గాయపడ్డారు. 10 అంతస్తుల బిల్డింగ్ ఒక్కసారిగా కొంతభాగం పేకమేడలా కూలిపోయింది. రెస్క్యూ టీంలు సహాయక చర్యలు చేపట్టి, బిల్డింగ్ శిధిలాల నుంచి ప్రాణాలతో ఉన్నవారిని రక్షించారు. ఇప్పటి వరకు 13 మంది మృతదేహాలను బయటకు తీశారు. అపార్ట్ మెంట్ కూలిపోవడానికి ఉక్రెయిన్ షెల్లింగ్ కారణమని రష్యా అధికారులు ఆరోపిస్తున్నారు. ఉక్రెయిన్ తోచ్కా- యు టీఆర్సీ క్షిపణి ఫెయిల్ అయి దాని శకలాలు బిల్డింగ్ పై పడ్డాయని రష్యా రక్షణ శాఖ మీడియాకు తెలిపింది.



# ఐదు నెలల శిశువుపై పెంపుడు కుక్క దాడి

**– కుక్క దాడిలో పసికందు తీవ్ర గాయాలతో మృతి**

**– ఆవేశంలో కుక్కను చంపిన కుటుంబ సభ్యులు**





తాండూర్, మే 14(తీన్మార్ న్యూస్): వికారాబాద్ జిల్లా, తాండూరులో అమానుషం చోటు చేసుకుంది. 5 నెలల శిశువుపై ఓ పెంపుడు కుక్క దాడి చేసింది. విక్షణంగా దాడి చేయడంతో రక్తపు మడుగులో బాలుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబుబ్ నగర్ జిల్లాకు చెందిన దత్తు, లావణ్య దంపతులు తాండూరు మండలం, గౌతాపూర్ గ్రామ పంచాయతి పరిధి బసవేశ్వర నగర్ లో సంగెంకలాన్ గ్రామానికి చెందిన జి.నాగభూషణంకు చెందిన పాలిషింగ్ యూనిట్లో పనిచేస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం వీరికి వివాహము జరగగా గత 5 నెలల క్రితం వీరికి బాలుడు(సాయినాథ్) జన్మించాడు. మంగళవారం ఉదయం దత్తు యూనిట్లో పనిచేస్తుండగా, భార్య వస్తువులు కొనేందుకు ఇంటి బయటకు వచ్చింది. ఇంతలో పాలిషింగ్ యూనిట్ యజమానికి చెందిన పెంపుడు కుక్క ఇంట్లోకి వెళ్లి బాలుడుపై దాడి చేసి విచక్షణ రహితంగా గాయాలు చేసింది. అప్పటికే కేకలు విన్న కుటుంభీకులు వచ్చి చూసే సరికి బాలుడు మృతి చెందాడు. బాలుడి మృతికి కారణమైన కుక్కను ఆవేశంతో కుటుంబ సభ్యులు దాడి చేసి చంపేశారు. వారికి వివాహ అనంతం లేటు గా సంతానం కావడం, ఆ బాలుడు ఇలా కుక్క దాడికి గురై మరణించడం కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇంటికి కాపలా ఉంటది అనుకుని పెంచుకున్న కుక్కనే ఇలా వారికి శాపంగా మారి వారిని కన్నీటిని మిగిలించిందని అన్నారు.

# మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు



హైదరాబాద్, మే 14: తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది.ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాలు నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని.. ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధి కారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే ఈ వర్షాల కారణంగా ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వివరించారు.

# అదే ఐపీఎల్‌ను మార్చేసింది..: రవిశాస్త్రి



మ్యాచ్‌లో జట్టు అవసరాన్ని బట్టి ఆటగాడిని మార్చుకొనే ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను టీమ్ ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి బలంగా సమర్థించారు. టోర్నీ తీరును అది సమూలంగా మార్చేసిందని అభిప్రాయపడ్డాడు. తాజాగా రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ "ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన మంచిది. పరిస్థితిని బట్టి ఆటలో జట్టు ప్రదర్శనను మరింత మెరుగుపర్చుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇతర ఆటల్లో కూడా ఇలాంటి నిబంధనలున్న విషయం మీకు తెలుసు కదా. ఇటీవల ఐపీఎల్‌లో ఎన్నో ఉత్కంఠభరిత మ్యాచ్‌లు ఈ నిబంధన ఫలితమే. అంటే ఐపీఎల్‌లో ఇది పెద్ద మార్పు తెచ్చిందనే అర్థం. అసలు ఏదైనా కొత్త రూల్ వస్తే అది సరికాదు అని చెప్పేందుకు జనం ప్రయత్నిస్తారు. ఇటీవల 200, 190 స్కోర్లను చూస్తే ఆ అవకాశం పొందిన ఆటగాళ్ల ఆటను తెలియజేస్తోంది" అని రవిశాస్త్రి పేర్కొన్నారు. మరోవైపు ఈ నిబంధన ఐపీఎల్‌లో శాశ్వతం కాదని బీసీసీఐ కార్యదర్శి జైషా పేర్కొన్నారు. టోర్నీ తర్వాత దీనిని పునఃసమీక్షిస్తామని ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. టోర్నీ మొత్తంలో అతిపెద్ద చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వల్ల ప్రతీ ఆటలో ఇద్దరు భారతీయులు అదనంగా అవకాశం పొందుతున్నారని నాడు పేర్కొన్నారు. భారత సారథి రోహిత్ శర్మ కూడా ఈ నిబంధనపై పెద్దగా సంతృప్తి వ్యక్తం చేయలేదు. 'ఆల్‌రౌండర్ల అభివృద్ధికి ఈ రూల్ అడ్డంకిగా మారుతుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే క్రికెట్‌ను ఆడించాల్సింది 11 మంది ఆటగాళ్లతో. 12 మందితో కాదు. నాకు ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ అంతగా నచ్చలేదు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసం ఇలా చేస్తున్నారు. కానీ, క్రికెట్ కోణంలో పరిశీలిస్తే.. నేను చాలా ఉదాహరణలు చెప్పగలను. వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబె వంటి వారు బౌలింగ్ చేయడం లేదు. ఇది మాకు (భారత జట్టు) మంచిది కాదు' అని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో అన్నాడు.

టాస్ వేయడానికి ముందు ఇరు జట్ల కెప్టెన్లు ఐదుగురు ఆటగాళ్ల పేర్లతో కూడిన జాబితాను ఇస్తారు. మ్యాచ్‌లో జట్టు అవసరానికి అనుగుణంగా వారిలో ఒకరితో మరో ఆటగాడిని రీప్లేస్ చేస్తుంటారు. అంటే ప్రతీ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ సమయం కలిపి ఇద్దరు ఆటగాళ్లకు అవకాశాలు లభిస్తాయి.

# సర్వోన్నత ఆదర్శాలకు నిలువెత్తు రూపం శ్రీరాముడు

**రామాలయం భూమి పూజలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**



వెంకటాపూర్, మే 14 (తీన్మార్ న్యూస్): ఏకపత్నివతుడుగా, సద్గుణాలు కలిగిన శ్రీరామ చంద్రుడు సర్వోన్నత ఆదర్శాలకు నిలువెత్తు రూపమని సర్వర్ చారిటబుల్ ట్రస్టు & ఫౌండేషన్ వ్యస్థాపకులు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం అడవిరంగాపురం (నారాయణపూర్) గ్రామంలో శ్రీరాముడి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తస్లీమా పాల్గొన్నారు. వేదమంత్రాలతో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో తస్లీమా కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్క నాటారు.




సర్వమతాల సారాంశం ఒక్కటేనని, అందరికీ అదర్శమూర్తి (శ్రీరాముడు) భగవంతుడి ఆశీస్సులు ప్రలందరిపై ఉండాలని తస్లీమా కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల వెంకటరణాచార్యులు, ఆలయ కమిటీ ఛైర్మన్ బోల్నేని రామారావు, వైస్ చైర్మన్ తీగల వీరన్న, కమిటీ సభ్యులు అంగజాల రాజయ్య, వెంకటస్వామి, యుగంధర్, కుమార్, వెంకటరమణ, రాజేందర్ , రవీందర్, సంతోష్, శివయ్య,తిరుపతి, రఘు,ప్రశాంత్, సంపత్, లింగయ్య, శంకర్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు,

# స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి

***– జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి***





ములుగు, మే 14 (తీన్మార్ న్యూస్): స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన ఈవిఎం యంత్రాలను ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మహబూబాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి, ఐటీ డి ఎ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు.



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను మంగళవారం ఉదయం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మహబూబాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి రాజ్ కుమార్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధిక్కార స్వరం ప్రొ.బుర్ర రాములు బాటలో విద్యార్థులు నడవాలి

**బార్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్**




హన్మకొండ కెయు, మే 14 (తీన్మార్ న్యూస్): ఎక్కడ అణిచివేత ఉంటుందో, ఎక్కడ ప్రజల హక్కులు హరించబడుతాయో అక్కడ బుర్ర రాములు సర్ ఎదురు నిలబడి మూగబోయిన గొంతుకల గుంతుకై వారికీ అండగా నిలబడేవారని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ అన్నారు. ఈ రోజు బుర్ర రాములు సర్ 13వ వర్ధంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద పిడిఎస్యు యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ హక్కుల దిక్కార స్వరం బుర్ర రాములు గారని, రెండు తెలుగు రాష్ట్రాలలో అణిచివేతకు గురైతున్న ప్రజల పక్షన నిలబడి తాను మరణించేంత వరకు అణగారిన వర్గాల హక్కులకై పోరాడిన ఉక్కు మనిషి వారని, వారు అందించిన స్ఫూర్తిని అందిపుచ్చుకొని, సమాజంలో జరుగుతున్న అసమానతలపై, వివక్షతపై ప్రశ్నిస్తూ పోరాటం చేయాలని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతు, విద్యారంగంలో ఉన్న సమస్యలపై పోరాడుతూ, శాస్త్రియ విద్యా సాధనకై పోరాడాలని సమసమాజ సమసమాజస్థాపనకై పోరాడాలని, అలాగే బుర్ర రాములు సర్ కలలు కన్నా ఆశయ సాధన కోసం పిడిఎస్యు విద్యార్థులుగా పోరాడుతామని వారన్నారు. అలాగే వారి చిత్ర పటానికి రాములు సర్ కుమార్తె సృజన పిడిఎస్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి విజయ్ ఖన్నాలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర నాయకులు సూత్రపు అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు రంజిత్, పిడిఎస్యు యూనివర్సిటీ మాజీ కార్యదర్శి శ్రావణ్, యూనివర్సిటీ అధ్యక్షకార్యదర్శులు, గణేష్, మహేష్, అర్జున్, వంశీ,రవి, సురేష్, డింపు తదితరులు పాల్గొన్నారు.

# మోడీపై నామినేషన్ వేయనివ్వలేదన్న కమెడియన్ శ్యామ్ రంగీలా




ప్రధాని మోడీ వారణాసిలో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఆయనపై పోటీగా నామినేషన్ వేసేందుకు యూట్యూబర్, కమెడియన్ శ్యామ్ రంగీలా రెడీ అయ్యారు.

అయితే ఆయనకు చుక్కెదురైంది. లోపలికి వెళ్లేందుకు ఆయనను అనుమతించలేదు. వారణాసి నుంచి పోటీ చేసేందుకు తాను ప్రయత్నించినప్పటికీ నామినేషన్ దాఖలుకు జిల్లా యంత్రాంగం తనను అనుమతించ లేదని శ్యామ్ రంగీలా ఆరోపించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో ఒక పోస్ట్ పెట్టారు. మే 10వ తేదీ శుక్రవారం నుంచి వారణాసిలో నామినేషన్ వేసేందుకు తాను చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయమని, మంగళవారం కూడా తనను జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలోకి అనుమతించలేదని ఆయన తన పోస్ట్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. వారణాసిలో నామినేషన్ వేయడానికి మంగళవారంతో గడవు ముగిసింది. చివరి రోజు వారణాసి నుంచి బీజేపీ అభ్యర్థిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నామినేషన్ వేశారు. హ్యాట్రిక్ విజయం కోసం ఇక్కడి నుంచి మరోసారి ఆయన బరిలోకి దిగారు. మోడీకి ముందు వారణాసి నియోజకవర్గం నుంచి 14 మంది నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్, బీఎస్పీ అభ్యర్థి అథర్ ఆలి ఇందులో ఉన్నారు.

వారణాసి నుంచి తనను నామినేషన్ వేయడానికి అనుమతించ లేదంటూ శ్యామ్ రంగీలా చేసిన పోస్ట్‌పై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించింది. ప్రధాని మోడీతో సహా ప్రతి ఒక్కరికీ నామినేషన్ వేసే హక్కు ఉందని, అయితే ఈ నియోజకవర్గం నుంచి ఇతర వ్యక్తులను పోటీ చేయడానికి అనుమతించడం లేదని ఆ పార్టీ ఆరోపించింది. శ్యామ్ రంగీలా అనే యూ ట్యూటర్ వారణాసి నుంచి నామినేషన్ వేయాలనుకుంటే జిల్లా యంత్రాగం నుంచి నామినేషన్ పత్రాలు పొందలేకపోయాడని, ప్రజలను చూసి మోడీ ఎందుకు భయపడుతున్నారని ఆ పార్టీ నేత సురేంద్ర రాజ్‌పుత్ ప్రశ్నించారు. ఎవరైతే పోటీ చేయాలనుకుంటున్నారో వారిని పోటీ చేయనీయండని వ్యాఖ్యానించారు.

# '2గంటల జర్నీ 20 నిమిషాల్లోనే..' సాధ్యమవుతుందని ఎప్పుడైనా అనుకున్నామా?: రష్మిక



ముంబయి: ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సముద్రపు వంతెన 'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్' పై సినీనటి రష్మిక ఇటీవల ప్రయాణించారు.

ఆ వంతెనపై ప్రయాణ అనుభూతిని షేర్ చేసుకున్నారు. రెండు గంటల ప్రయాణాన్ని కేవలం 20 నిమిషాల్లోనే పూర్తి చేయొచ్చని.. ఇలాంటివి సాధ్యమవుతాయని ఎవరూ అనుకోరన్నారు. ఇప్పుడు మనం ముంబయి నుంచి నవీ ముంబయికి సులువుగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఇటీవల ఆమె ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇప్పుడు మనల్ని ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. యువ భారత్ దేన్నయినా సాధించగలదన్న రష్మిక.. గత పదేళ్లలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందని చెప్పారు. దేశంలో మౌలికవసతులు, రహదారి ప్రణాళిక అద్భుతంగా ఉన్నాయన్న ఆమె.. అభివృద్ధికే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముంబయి నగరంలో నిర్మించిన సముద్రపు వంతెన 'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్' ను జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన విషయం తెలిసిందే. దేశంలోనే పొడవైన వంతెన ఇది. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్‌లోని నహవా శేవాను కలుపుతూ ?21,200కోట్ల వ్యయంతో 6 లేన్లుగా నిర్మించిన అటల్ సేతు మొత్తం పొడవు 21.8 కి.మీ.లు కాగా.. అందులో 16 కి.మీ.లకు పైగా అరేబియా సముద్రంపైనే ఉండటం విశేషం. రష్మిక తెలుగు, హిందీల్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న 'పుష్ప 2'లో శ్రీవల్లిగా అలరించనున్నారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. ధనుష్‌– నాగార్జున కాంబినేషన్‌లో శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న 'కుబేర'లోనూ తనే హీరోయిన్. సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో సందడి చేయనున్న రష్మిక.. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'చావా' సినిమాలతో బిజీగా ఉన్నారు.

# ఆదర్శం - ఈ వికలాంగుడు

**- రెండు చేతులు లేకున్నా ఓటు హక్కు వినియోగించు కున్న జాకీర్‌పాషా**




కాగజ్‌నగర్: అన్ని అవయవాలు సక్రమంగా ఉండీ కూడా ఓటు హక్కు వినియోగించుకోలేని వారు ఎందరో ఉన్నారు. 'నేను ఒక్కన్ని ఓటు వేయకుంటే ఏమవుతుందిలే' అనే భావనలో ఎందరో ఓటర్లుంటారు. కాని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఉన్న విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలంటాడు కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన వికలాంగుడు జాకీర్‌పాషా. రెండు చేతులు లేని జాకీర్‌పాషా మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం(బూత్ నెం.81)లో తన ఓటు హక్కును వినియోగించు కున్నాడు. కాళ్లతోనే ఆయన తన ఓటును వేసి ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటి చెప్పాడు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన షేక్‌బాబా-మెహ్రాజ్ బేగం దంపతుల కుమారుడు జాకీర్‌పాషాకు పుట్టుకతోనే రెండు చేతులు లేవు. అయినా ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా పీజీ వరకు చదివాడు. ఇప్పటికే ఆయన 2018, 2013 అసెంబ్లీ ఎన్నికలలో, 2019, 2024 లోక్‌సభ ఎన్నికలలో కాళ్లతో ఓటు వేసి పలువురి మన్ననలు అందుకున్నాడు. ప్రస్తుతం ఇతను కాగజ్‌నగర్ మండలం బోరిగాం పంచాయతీ పరిధిలోని చారిగాం రోడ్‌లో నివాసం ఉంటున్నాడు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల వికలాంగులు అందరికంటే ముందుగా వచ్చి ఓటు హక్కును వినియోగింకున్నారు.

**ఉత్సాహంగా ఓటేసిన వృద్ధులు..ట్రాన్స్‌జెండర్స్**

ఓటు వేయడానికి కొంతమంది నిరాసక్తత చూపుతుంటారు. తాము వేయకుంటే ఏమవుతుంది..ప్రపంచం ఆగిపోతుందా..అంటూ కబుర్లతో కాలయాపన చేస్తుంటారు. ఎండ, చలి, వర్షం, దూరం, సమయం ఉంది కదా వేద్దాంలే అంటూ ఓటేయ్యకుండా కారణాలు చెబుతుంటారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేంది ఎన్నికలేనని, ఆ రోజు తప్పకుండా ఓటు వేయాలసిందేనని వృద్ధులు ఉత్సాహంగా ఓటేయడం గమనార్హం. వంద సంవత్సరాలు దాటినా లెక్కచేయకుండా ఓటుకు ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 80 సంవత్సరాలు పైబడిన వారంతా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఖమ్మంలోని లక్ష్మి హైమవతి (110) సంవత్సరాలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహిళలు కూడా ఓటేసేందుకు క్యూలో నిల్చున్నారు. రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటు హక్కును ఉపయోగించుకొని ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పలువురు ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖమ్మంలో రాజేంద్రనగర్ జెడ్పి హైస్కూల్ లోని పోలింగ్ కేంద్రంలో ట్రాన్సజెండర్లు ఓటేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును విజ్ఞతతో ఆలోచించి వేయాలన్నారు. ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.

# అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్

**-నేడు ఆయన జయంతి**

మానవ జాతి వికాసానికి సృష్టి అందించిన వరప్రసాదమే సర్ ఆర్థ కాటన్. మదరాసు రాష్ట్రంలో వారు అమలు చేసిన నీటి పారుదల పనులు అద్వితీయమైన విజయాలు సాధించాయి. సర్ ఆర్థర్ కాటన్ దూరదృష్టి, సునిశిత మేధాశక్తి అమోఘం, అద్వితీయం. దక్షిణ భారతావనిలో ఎన్నో నీటి పారుదల రూపకల్పన చేసిన అన్న దాత సర్ ఆర్థర్ కాటన్ ను ప్రభుత్వం సముచితంగా అనేక బిరుదులతో సన్మానించింది.

1803 మే 15వ తేది కాటన్ జన్మించారు. కుటుంబంలో అందరికంటే తల్లి వ్యక్తిత్వ ప్రభావం ఆయనపై పడింది. కాటన్ చిన్నతనం నుంచి మనో వికాసానికి సాహసానికి, ధైర్యానికి, దీక్షకు మారుపేరు. తల్లి ఇచ్చిన శిక్షణ కాటన్ కి ఎంతో ఉపక రించింది. 15 ఏళ్ళ ప్రాయంలో ఇండియాకు వెళ్ళడానికి స్కాలర్ షిప్ పొందారు. 1819 సం?? నికి ఆర్థర్ కాటన్ జాగ్రత్తగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మెలిగి అది స్కాంబి లో చక్కగా విద్యనభ్యసించి ఏ పరీక్షకు హాజరు కాకుండానే రాయల్ ఇంజనీర్ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం సంపాదించారు. 1821 లో 18 సం?? ప్రాయంలో ఇండియాలో ఉద్యోగంలో నియమింపబడ్డారు. 1822 సం??లో అనేక జిల్లాల్లోని చెరువు మరమత్తు పనులను పర్యవేక్షించే పనిని అప్పగించారు. 1824 సం?? వరకు ఈవిధంగా పనిచేసి మద్రాసు దక్షిణాన కొన్ని మైళ్ళ దూరంతో వున్న మిలిటరీ స్థావరమైన ధామస్ మౌంట్ దగ్గర భవనాలు నిర్మించడానికి నియమించబడిరి. ఎనిమిదేళ్ళ సర్వీసు అయిన తర్వాత కెప్టెన్ ర్యాంక్ కు ఎదగారు. ఆయల కృషి వల్ల తంజావూరు జిల్లాలోని అనే నిర్మాణపు పనులు పూర్తి అయి రాష్టంతో సంపన్న జిల్లా గా మారింది.

1828 – 29 సం?? లలో అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తరువాత అనారోగ్య కారణాలవల్ల ఇంగ్లాండు తిరిగి వెళ్ళనలసి వచ్చింది. 1832 లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు. శక్తికి మించిన శ్రమ చేయడం వల్ల తరచు అనారోగ్యానికి గురయ్యేవారు. ఈసారి ఆస్ట్రేలియాకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ వుండగా ఒక ధనవంతుని కుమార్తె ఎలిజబెత్ ని ప్రేమించి వివాహమాడారి. 1841 సం?? లో అక్టోబరు 10వ తేదీన వీరి వివాహం జరిగింది. తరువాత తిరిగి టాస్మోనియా వెళ్ళారు. ఆ సమయంలో రాజమండ్రి జిల్లా పరిస్థితి అధ్వాహ్నంగా ఉండేది. గోదావరి తో పారే నీటిని వినియోగించి ఆ భూములను సస్యశ్యామలం చేయటం జరిగింది. అప్పటినుంచీ రాజమండ్రి జిల్లా గోదావరి జిల్లా గా పేరు గాంచింది. గోదావరి నదిపై 12 లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక ఆనకట్ట నిర్మించబడింది. ఈ ఆనకట నిర్మాణం ద్వారా ఆయన కన్న కలలు నిజమయ్యాయి. కాల్వలు తరువాత కాల్వలు, పిల్లకాత్వతు, పంట కాల్వలు త్రవ్వడం జరిగింది. 1841 నుండి 45 సం??లు నీటి పారుదల పథకాల అమలుకై ఆయన నిర్విరామ కృషి చేశారు. 1881 వ సం??లో ప్రచురించిన "వీలున్నచోట నీటి పారుదలకు కాల్వలను ఏర్పాటు చేయాలి. వర్షపు నీరు, బావి నీరు, ఇతర విధానాల ద్వారా లభించే నీటి కన్నా భూమిని సారవంతం చేసే ఎరువు గల్గిన నీటుని పొలాలలకు కాల్వల దారా పారించవచ్చును. "ఒక చోటినుండి ఇంకొక చోటికి ఉత్పత్తులను కారు చౌక ఎగుమతి చేయడానికి నీటి కంటే మరొక ఉత్తమ సాధనం లేదు. ఆ కారణంగా నీటి పారుదల కాల్వలను స్టీమ్ బోట్ లు తిరగడానికి వాలుగా నౌకాయాన సౌకర్యాలు కల్పించారు. ధవళేశ్వరం ఆలకట్ట నిర్మాణంలో సర్ ఆర్థర్ కాటన్ చూపిన ప్రతిభాపాటవాలు నేటికి మరువలేనివి. ఈ బ్యారేజి నిర్మాణం వల్ల గోదావరి డెల్టాలో 13,75,000 టన్నులు, ధాన్యము, 16,38,000 చెరుకు, 34,000 టన్నుల పప్పు ధాన్యము, చిరుధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యారేజి నిఢిని 3.6. కి.మీ. దేశంతో కెల్ల అతి పెద్దదైల ధవళేశ్వరం బ్యారేజి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజిగా పిలువ బడుతున్నది. ఇండియాలో పబ్లిక్ వర్ప్ప అనే పుస్తకాన్ని కూడా ఆయన రాసారు. మానవ జాతి మహోదయానికి ఇంజనీరుగా రచయితగా ఆలోచలా పరులుగా శ్రీ కాటన్ చేసిన కృషి చిరస్మరణీయమైంది.

ఆయన పేదరిక నిర్మూలనకు కరువు నివారణకు అనేక నీటి పథకాలు అమలు చేసి చరిత్ర ప్రసిద్ధుడైయాడు. ఎన్ని పనులు చేసినా ఆయన సామాన్యుడే. ధర్మాన్ని నిర్వర్తించాడు. అభివృద్ధే ఆయన ఆదర్శం. అందుకే ఆయనను అన్నదాతగా పిలిచేవారు. ప్రజల హృదయాలలో శాశ్విత స్థానాన్ని ఏర్పరచుకొని 1899 జులై 24వ తేది పరమపదించారు.

# నివేదిక తర్వాతే రీపోలింగ్‌పై నిర్ణయం

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**




హైదరాబాద్: రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలతో పాటు కంటోన్మెంట్ శాసన సభ నియోజక వర్గానికి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారం వికాస్‌రాజ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారుల నుంచి వచ్చిన నివేదిక తర్వాత రీపోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఈవీఎంలను భారీ భద్రత నడుమ 44 స్ట్రాంగ్ రూంలకు తరలించామనీ, వాటిని మూడంచెల భద్రత నడుమ ఉంచుతామని తెలిపారు. పోలింగ్ రోజు సీ విజిల్ , 1950, ఎన్‌జీఎస్‌పీ పోర్టల్ ద్వారా 400కు పైగా ఫిర్యాదులు వచ్చినట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించి 38 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా డిసెంబర్ ఒకటి నుంచి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.330 కోట్ల విలువ చేసే నగదు, బంగారం, ఇతర ఆభరణాలు, డ్రగ్స్, నార్కొటిక్స్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు.

# ఓటు వేయనివారికి పెనుగోలు ఓటర్లే ఆదర్శం

**- అడవిలో 16 కి.మీ కాలినడకన వచ్చి ఓటేసిన గ్రామం**



ములుగు: ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం. అలాంటి ఓటు హక్కును వినియోగించుకోని వారు కొందరు న్నారు. వారికి ఆదర్శమే ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామస్తులు. వారున్న గ్రామంలో పోలింగ్ బూత్ లేకపోవడంతో ఓటు హక్కును వినియోగించుకునేందుకు 16 కిలో మీటర్లు అటవీ గుండా కాలినడకన వాజేడులో ఉన్న పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి సరైన మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక అనారోగ్యంతో వాజేడుకు వచ్చే క్రమంలో అడవి మార్గంలోనే చనిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయని వాపోయారు. అయినా ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారినా తమ బతుకులు మారడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పుడైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించి తమ బతుకులు మార్చాలని కోరారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై కేటీఆర్ సమావేశం



హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. ఇక నల్లగొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మిగిలింది. ఈ నేపథ్యంలో ఈ మూడు ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులతో కేటీఆర్ బుధవారం భేటీ కానున్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక వ్యూహం, కార్యాచరణపై కేటీఆర్ చర్చించి, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ తరఫున ఏనుగుల రాకేశ్ రెడ్డి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.

ఈ నెల 27వ తేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. జూన్ 5న ఓట్లు లెక్కిస్తారు. అధికారులు వెల్లడించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 4,61,806 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళా ఓటర్లు 1,74,794, పురుషులు 2,87,007 మంది, ట్రాన్స్‌జెండర్లు ఐదుగురు ఉన్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,67,853 మంది ఓటర్లు ఉన్నారు.

రాకేశ్ రెడ్డి సొంతూరు.. హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పోరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో బీజేపీలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అంచెలంచెలుగా ఎదుగుతూ బీజేపీలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు. బీజేపీలో వరంగల్ పశ్చిమ టికెట్ ఆశించిన రాకేష్ రెడ్డి వరంగల్ కేంద్రంగా అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంతో 2023, నవంబర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్ధాటి, క్లీన్ ఇమేజ్‌తో పాటు, క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఫలితాలు రాబట్టగల సమర్థత, కష్టపడి పనిచేసే సొంత టీమ్ ఉంటడం వారికి కలిసొచ్చే అంశాలు. యువతలో, విద్యావంతులలో మంచి పట్టున్న రాకేష్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు, ఫాలోయింగ్ ఉండటంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు.

# అప్పుడే వెనక్కి

**- ఓటేసిన వెంటనే హైదరాబాద్‌కు**

**- టోల్‌ప్లాజా వద్ద భారీ ట్రాఫిక్ జామ్**



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసేందుకు భారీగా తరలివెళ్లిన ఓటర్లంతా అప్పుడే హైదరాబాద్ కు తిరుగుముఖం పట్టారు. తెలంగాణ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన నగరంలోని ఓటర్లంతా సెలవులు ముగియడంతో మళ్లీ వెంటనే ప్రయాణం కట్టారు. గత గురువారం నుంచి ఏపీకి భారీఎత్తున ఓటు వేసేందుకు తమ తమ సొంత ప్రాంతాలకు వెళ్లిన సంగతి తెలిసిందే. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిక్కిరిసిపోయిన సంగతి తెలిసిందే. లక్షలాది మంది తరలివెళ్లి ఓటు ప్రాధాన్యతను తెలియజేశారు.

వీరి సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ వేల సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసింది. ప్రయివేటు ట్రావెల్స్‌లోనూ ప్రయాణం చేశారు. టీఎస్ఆర్టీసీ దాదాపు 700కుపైగా బస్సులను ఏర్పాటు చేయగా, హైదరాబాద్ నుంచి తెలంగాణ జిల్లాలకు 1500 బస్సులు నడిపింది. సోమవారం ఉదయం సైతం బస్సులు అందుబాటులో ఉన్నాయి. కొందరు సొంత వాహనాల్లో వెళ్లిపోయారు. కాగా పోలింగ్ ముగిసిన వెంటనే అప్పుడే హైదరాబాద్‌కు పయనమయ్యారు. తెలంగాణ జిల్లాల నుంచి స్వల్పంగా నగరానికి వచ్చినా, ఏపీ నుంచి భారీసంఖ్యలో తిరుగుముఖం పట్టారు. సోమవారం సాయంత్రం చౌటుప్పల్ సమీపంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక జామ్ అయింది. ఏపీఆర్టీసీతోపాటు టీఎస్ ఆర్టీసీ బస్సులు, ప్రయివేటు ట్రావెల్స్, సొంత వాహనాల్లో ఓటేయడానికి వెళ్లిన వేలాది మంది నగరానికి వచ్చేశారు. సోమవారం అర్థరాత్రి వరకు ట్రాఫిక్ రద్దీ కొనసాగుతూనే ఉంది.

# దండకారణ్యంలో ఆగని ఎన్‌కౌంటర్లు

**- మరో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి**

**- ఛత్తీస్‌గఢ్‌లో 14 మంది మావోయిస్టుల అరెస్ట్**

**- పేలిన మందుపాతర, ఇద్దరు చిన్నారుల మృతి**



చర్ల: రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా భమ్రాగఢ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి ఒక మహిళా మావోయిస్టు సహా ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఎదురు కాల్పులు జరిగిన ప్రదేశం ఇటు ఛత్తీస్‌గఢ్ అటు మహారాష్ట్ర సరిహద్దుగా పోలీస్ అధికారులు తెలుపుతున్నారు. హతమైన మావోయిస్టుల్లో పెరమిలి దళం కమాండర్ వాసు కూడా ఉన్నట్టు సమాచారం. 14మంది మావోయిస్టుల అరెస్టు

ఛత్తీస్‌గఢ్, బీజాపూర్ జిల్లాలోని గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముట్వెండి, పిడియా అటవీ ప్రాంతంలో 14 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

పేలిన మందుపాతర ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నదికి అవతల ఉన్న బొడ్గా గ్రామంలో బీజీఎల్ (బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్) సెల్ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. గ్రామ సమీపంలోని పొలంలో పిల్లలు ఆడుకుంటూ యూబీజీఎల్‌పై పడటంతో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భైరంగఢ్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఘటన సమాచారం అందిందని, పరిశీలిస్తున్నా మని జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లు గ్రామస్తులను తెచ్చి చంపేశారని, వారు మావోయిస్టులు కాదని పౌరసంఘాలు ఆరోపిస్తున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో మోసం..

## ఆందోళనకు దిగిన రైతులు



కుమ్రంభీం అసిఫాబాద్ : ఓవైపు అకాల వర్షాలు రైతులపై పగబడితే.. మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల కష్టాలను, నష్టాలను మరింత పెంచుతున్నాయి. చేతికొచ్చిన మిగిలిన పంటతోనైనా పెట్టుబడి వస్తుందనుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి నిరాశే ఎదురవుతున్నది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్రంలోని రైతులు ఎక్కడికక్కడ రోడ్ల మీదకొచ్చి తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

తాజాగా కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని ఒడ్డు గూడ గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు ఆలస్యంపై ఆందోళన చేపట్టారు. అలాగే తూకంలో కోతలు విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 40కిలోల బ్యాగుకు రెండు నుంచి మూడు కిలోలు అదనంగా తూకం వేస్తున్నరని గుర్తించిన రైతులు కల్లం వద్ద ఆందోళన చేపట్టారు. సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చేసేంత వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికిన శ్రీను బాబు

మంథని: మంథని నియోజకవర్గములోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు స్వగ్రామం ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ, శివపార్వతి,గణపతి, ఆదిత్య నందికేశ్వర భక్తాంజనేయ ఆలయ 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మంథని నియోజకవర్గంలో ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గంలోనికి ఆయన వాహనం ప్రవేశించగానే కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు బట్టి విక్రమార్కకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. మంథని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ గ్రామాన ఆయన వాహనాన్ని ఆపి స్వాగతం పలికారు. ధన్వాడ గ్రామానికి భారీ కాన్వాయ్ తో తరలి వెళ్లారు.

# అమ్మకానికి మెట్రో....

హైదరాబాద్, మే 14: హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ట్రాఫిక్ రద్దీని తట్టుకోవడం సులువు కాదు. ఎప్పుడు బయటకు వెళ్లినా ట్రాఫిక్ కష్టాలు తప్పవు. శని, ఆదివారాలు కూడా విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. వాహనాలు ముందుకు కదలడానికే ఇబ్బంది. ప్రధానంగా జూబ్లీహిల్స్, రాయదుర్గం, లక్డీకాపూల్, అమీర్ పేట్, కూకట్ పల్లి వరకూ ఎక్కడ చూసినా రద్దీయే. గంటల కొద్దీ ప్రయాణం. సరూర్ నగర్ నుంచి కూకట్ పల్లికి వెళ్లివచ్చేసరికి కారులో విజయవాడ వెళ్లిపోవచ్చు అన్న సామెత అక్షర సత్యం. అంత రద్దీతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. పెట్రోలు కూడా అత్యధిక స్థాయిలో వినియోగం అవుతుంది.. ఈ సమయంలో మెట్రో రైలు ప్రయాణం ఎంతో సుఖవంతంగా మారింది. తక్కువ ఖర్చుతో అరగంటలో ఎక్కడికైనా చేరుకునే వీలుకలిగింది. మొన్నమొన్న వరకూ మెట్రో రైళ్లు కిక్కిరిసిపోయి నడుస్తున్నాయి. ప్రధానంగా సోమవారం నుంచి శుక్రవారం వరకూ అమీర్ పేట్ స్టేషన్ లో కాలుమోపలేని పరిస్థితి. సాఫ్ట్? వేర్ ఇంజనీర్లు మొత్తం మెట్రో రైళ్లను ఆశ్రయించే వారు. అందుకే ఎప్పుడూ రద్దీగా ఉండేది. ఇక సాధారణ, మధ్యతరగతి ప్రజలు కూడా మెట్రో రైలులో చల్లటి వాతావరణంలో సుఖంగా, సౌకర్యవంతంగా,



వేగంగా చేరుకునే వీలుండటంతో అందరూ మెట్రో రైలునే వినియోగించుకునే వారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో కొంత మెట్రో రైళ్లలో రద్దీ తగ్గిందని ప్రచారం జరుగుతుంది. ఫ్రీ బస్సు పథకం కారణంగా మెట్రో రైళ్లు నష్టాల్లో నడుస్తున్నాయన్న క్యాంపెయిన్ జరుగుతుంది. అందులో నిజానిజాలు ఎలా ఉన్నా ఆర్టీసీ బస్సులయితే రద్దీగా ఉంటున్నాయి. మెట్రో రైళ్లు కూడా రద్దీ ఉన్నట్లే కనపడుతున్నా నష్టాల్లో ఉన్నాయని ఆ సంస్థ చెబుతోంది. దీనికి తోడు మెట్రో రైలును 2026 తర్వాత అమ్మకానికి పెడుతున్నట్లు ఎల్ అండ్ టి సంస్థ అధ్యక్షుడు ఆర్ శంకర్ రామన్ చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లోనే కాదు.. పారిశ్రామిక వర్గాల్లోనూ కలకలం రేపుతుంది. ఆయన ప్రకటన వాస్తవమే అయినా.. మెట్రో రైళ్లు ఫ్రీ బస్సు కారణంగానే నష్టాల్లో కూరుకుపోయాయా? లేదా? అన్నది మాత్రం తెలియరాలేదు. ఒక్కటి మాత్రం నిజం.. కొత్త ప్రభుత్వం మెట్రో రైళ్లను విస్తరించాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం కూడా ఈ మేరకు ప్రతిపాదనలను విస్తరణకోసం తయారు చేసింది. అయితే ఎల్ అండ్ టి యాజమాన్యం మాత్రం కారణాలు చెప్పకపోయినా మెట్రో రైల్ సంస్థను విక్రయించేందుకు సిద్ధపడటం ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు మాత్రం ఈ ప్రకటనను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఫ్రీ బస్సు పథకం కారణంగానే మెట్రో రైళ్లు నష్టాల్లో నడుస్తున్నాయని పెద్దయెత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ అందులో నిజానిజాలు ఎలా ఉన్నా.. మెట్రో రైళ్లు సేవలను హైదరాబాదీలకు అత్యంత అవసరం. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అది మాత్రం వాస్తవం.

## ఐదు నెలల పసి కందును పీక్కుతిన్న పెంపుడు కుక్క..!!



వికారాబాద్ : వికారాబాద్ జిల్లా తాండూర్‌లో విషాదం నెలకొంది. గౌతాపూర్‌లోని నాపరాతి పాలిష్ యూనిట్‌లో దత్తు, లావణ్య అనే దంపతులు కూలీలుగా పని చేస్తున్నారు. అయితే పాలిషింగ్ యూనిట్ యజమాని ఓ పెంపుడు కుక్కను పెంచుకుంటున్నాడు. ఈ కుక్క దత్తు కుమారుడు సాయినాథ్(5 నెలలు)పై దాడి చేసి చంపింది. దాంతో ఆగకుండగ ఆ పసికందును కండ కండలు పీక్కుతిన్నది. దీంతో బిడ్డను కోల్పోయామన్న బాధలో దత్తు అతని భార్య కలిసి పెంపుడు కుక్కపై దాడి చేసి చంపారు. సాయినాథ్ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చనిపోయిన బిడ్డను గుండెలకు హత్తుకుని రోదించిన తీరు అందర్నీ కంటతడి పెట్టించింది.

## వరంగల్ జిల్లా స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన సీపీ



వరంగల్ : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకొని తమ బాధ్యతను నెరవేర్చారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో భద్రంగా నిక్షిప్తమయ్యాయి. కాగా, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి వరంగల్ ఎనమాముల మార్కెట్‌లోని గోడౌన్లలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటు చేసిన మూడు అంచల భద్రత ఏర్పాట్లపై ఆయన పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం ఈవీఎంల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. కాగా, ఓటరు తీర్పు ఎటు వైపు ఉన్నదో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపులో తేలనున్నది.

# మిస్ ఫైర్ అయిన యూటీ

హైదరాబాద్: జూన్ 2న తెలంగాణ ఏర్పడింది. ఆ సమయంలో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు. వచ్చే జూన్ 2 నాటికి ఈ గడువు తీరిపోనుంది. ఆ వెంటనే మన బంగారు భాగ్యనగరాన్ని.. కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని బీజేపీ కుట్రచేస్తోంది' అంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆ వెంటనే గులాబీ నేత హరీష్ రావు మీడియా ముందుకు వచ్చి, హైదరాబాద్‌ను మరికొన్నేళ్లు ఉమ్మడి రాజధానిగా చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు' అంటూ ఆరోపించారు అయితే, ఆ వెంటనే బీజేపీ వీటిని ఖండించింది. తమకు ఎలాంటి రహస్య ఎజండాలూ లేవని, లోక్‌సభ ఎన్నికల్లో ఉనికిని చాటటానికే కేటీఆర్ అతితెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడింది. ఇటు కాంగ్రెస్ నేతలూ దీనిపై స్పందించారు. కేంద్రం అలాంటి ప్రయత్నాలు చేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇక దీనిపై మేధావులు, సామాజిక వేత్తలూ తమతమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వీరిలో మెజారిటీ వ్యక్తులు దీనిని ఎన్నికల ఎత్తుగడగానే కొట్టిపారేశారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్న కాలంలో ఇలాంటి ఊహాజనిత అంశాలను తెరమీదకు తీసుకొచ్చి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టటం గులాబీ పార్టీ పెద్దలకు అలవాటుగా మారిందని చెప్పుకొచ్చారు. దీనికి ఇటీవలి పరిణా మాలే కారణమని వారు చెబుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి తాను లేకపోతే తెలంగాణ అనే కల సాకారమయ్యేదే కాదని, ఈ క్రెడిట్ అంతా తనదేనని గులాబీ బాస్ భావిస్తూ వచ్చారు. తెలంగాణను ఏలటం తనకు తప్ప మరొకరికి సాధ్యం కాదని, యావత్ తెలంగాణ ప్రజలను తన కంటిసైగతో శాసించగలననే భ్రమలో బతుకుతూ వచ్చారు. తన తర్వాత తన కుమారుడు దీనికి పాలకుడవుతాడని నమ్ముతూ వచ్చారు. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల్లో బొక్కబోర్లా పడిన బీఆర్‌ఎస్ పార్టీకి ఓటమి తర్వాత గానీ రియాలిటీ ఏంటో అర్థం కాలేదు. నెల తిరగక ముందే నిన్నటిదాకా తన దగ్గర చేతులు కట్టుకుని నిలబడిన నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరి, తన ముచ్చట్లన్నీ బయటపెట్టటంతో కేసీఆర్ షాక్‌కు గురయ్యారు. పులిమీద పుట్రలా ఈడీ వచ్చి కూతురు కవితను అరెస్టు చేసి తీహార్ జైలుకు తరలించటం ఆయనను నిలువునా కుంగదీసింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, తన పాలనాకాలపు వైఫల్యాలను కాంగ్రెస్ సర్కారు ఒక్కొక్కటే బయటపెట్టటం, ఎమ్మెల్యేలూ జారుకోవటం మొదలవటంతో కష్టకాలం మొదలైందనే లెక్కకొచ్చారు. ఆయన గతంలో దర్శనం ఇవ్వటానికే ఇష్టపడని నేతలకు టికెట్ ఇవ్వాల్సి వచ్చింది. టిక్కెట్లైతే ఇచ్చారు గానీ, గెలవటం ఎలా అనే సమస్య వచ్చింది. దీంతో ఉద్యమకాలం నాటి పాత వ్యూహాలకు పదును పెట్టారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయబోతున్నారనే ముచ్చటను ముందుకు తీసుకొచ్చారు కేటీఆర్.అయితే దీనిని జనం అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే గతంలో ఇలాంటి అనేక వ్యూహాలను గులాబీ పార్టీ తెరమీదికి తీసుకొచ్చిన సంగతి ఇంకా జనం మరచి పోలేదు కాబట్టే. గత నవంబరులో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు కొన్ని గంటల ముందు ఏపీ పోలీసులు హడావుడిగా నాగార్జున సాగర్ మీదికి రావటం, తెలంగాణ పోలీసులు వారిని అడ్డుకునే యత్నం చేయటం జరిగింది. అదే సమయంలో తెలంగాణలోని వైసీపీ నేతలు మీడియా ముందుకొచ్చి హైదరాబాద్‌ను యూటీగా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ వెంటనే హడావుడిగా గులాబీ నేతలంతా మీడియా ముందుకొచ్చి, తెలంగాణ నీటి వనరులు కాపాడలన్నా, హైదరాబాద్ ఎప్పటికీ తెలంగాణలోనే ఉండాలన్నా.. ప్రజలు తిరిగి తమకే ఓటేయాలని కోరటం జరిగింది. అయితే, ఈ సెంటిమెంట్ వర్కవుట్ కాలేదు. ఇటీవల తెలంగాణలో బస్సు యాత్ర సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ, ఇదే రాజకీయ వాతావరణం కొనసాగితే 'గోదావరిని మోదీ ఎత్తుకపోతరు' అనే కొత్త మాట మాట్లాడారు. గోదావరిని ఎత్తుకపోవడం ఏమిటో కానీ.. తాను సీఎంగా లేకపోతే తెలంగాణకు గుక్కెడు మంచినీళ్లు కూడా దొరకవని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్‌కు దిగారు. తద్వారా ఈ నాలుగు నెలల్లోనే ఇన్ని సమస్యలు వస్తే, ఐదేళ్ల నాటికి జనం సమస్యలతో అల్లాడిపోతారని కేసీఆర్ చెప్పకనే చెప్పారు.మొత్తంగా చెప్పాలంటే.. తాము అధికారంలో ఉన్నప్పుడు అంతా స్వర్గం.. ఇతరులు ఉంటే అంతా నరకం అనేదే వీరు జనానికి చెప్పాలనుకుంటున్నారు.

అందుకోసమే, హైదరాబాద్ యూటీ డ్రామాను మరోసారి తీసుకొచ్చారు. ఇక్కడ మరో ట్విస్ట్ ఏమిటంటే.. ఈ లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లు తమకు ఇస్తే, హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా ఆపుతామనే భరోసా ఇవ్వటం. ప్రస్తుత ఎన్నికల్లో ఒక్కసీటూ దక్కే పరిస్థితి లేదని గ్రహించే కేటీఆర్ ఈ కొత్త మైండ్ గేమ్ ఆడుతున్నారని, ఇది పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడి ఎన్నికల స్టంట్ అంటున్నారు కాంగ్రెస్ నేతలు. బీఆర్‌ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఏపీలో 7 మండలాలను కలిపినప్పుడే ఎందుకు పోరాటం చేయలేదని వారు నిలదీస్తున్నారు. అలాగే 'సార్వత్రిక ఎన్నికల తరువాత రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులు' అని కేసీఆర్ చెబుతున్న మాటలకు అర్థం ఆయన ఎన్డీయేలో కలవబోవటమేనని హస్తం నేతలు చెబుతున్నారు. మొత్తం మీద లోక్ సభ ఎన్నికలలో జీరో సీట్లకు పరిమితం కాకుండే ఉండేందుకు కేసీఆర్, కేటీఆర్ కలసి బీజేపీతో చేతులు కలపడానికీ, తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడానికీ కూడా వెనుకాడటం లేదని వారు మండిపడుతున్నారు.

## హాలిడే మూడ్‌లో లీడర్లు.. ఫలితాల టెన్షన్ నుంచి ఉపశమనం కోసం ట్రిప్స్



హైదరాబాద్: లోక్‌సభలో ఎన్నికల ప్రజా తీర్పు భద్రంగా ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ప్రజలు ఎవరిని తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారో తెలియాలంటే మరో మూడు వారాలు ఆగక తప్పదు. కనీసం ఎగ్జిట్ పోల్స్ తెలియాలన్నా.. జూన్ 1వ తేదీ వరకు ఆగాల్సిందే. మరోవైపు ఇన్నాళ్లూ ప్రచార హడావుడి, మైకుల హోరు, రోడ్‌షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లు.. ఇలా ప్రతిక్షణం హడావుడిగా గడిపిన అభ్యర్థులు, నాయకులు ఇప్పు డు సేదతీరేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు నేతలు విదేశాలకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఉదాహరణకు ఏపీ సీఎం వైఎస్ జగన్ ఈ నెల 17 నుంచి ఐరోపా పర్యటనకు వెళ్లాలని భావిస్తున్నారు.మరికొందరు నేతలు దేశంలోనే ఇతర పర్యాటక ప్రాంతాల్లో రెండుమూడు వారాలు గడిపేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఇంకొందరు ఎలాంటి హడావుడి లేకుండా తమ ఇండ్లు, ఫామ్‌హౌజ్‌లకే పూర్తిస్థాయిలో పరిమితం కావాలని భావిస్తున్నారు. ఒకటి రెండు వారాలపాటు కలవడానికి కూడా ఎవరూ రావొద్దని ఆదేశిస్తున్నారు. గ్రామ, మండల స్థాయి లీడర్లు ఇప్పటికే ఎండల నుంచి ఉపశమనం పొందేలా సేదతీరేందుకు శీతలప్రాంతాల విడిదులను వెతుక్కుంటున్నారు.

# వెంటాడుతున్న మేడిగడ్డ



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు.. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తానే ఓ భగీరథుడిని అని చెప్పుకొని మరీ నిర్మించిన ప్రాజెక్టు.. బట్ ఇప్పుడా ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయింది. ఇప్పుడు అక్కడ కనిపించేవి కుంగిన పిల్లర్లు.. బీటలు వారిన గోడలు.. అక్కడ కుంగింది రైతుల ఆశలు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా.. ఇప్పుడా లిస్ట్‌లో చేరింది ఎల్ అండ్ టీ కంపెనీ కూడా.. అదేంటి కంపెనీకి ఏమైంది? చేసిన పనికి డబ్బు తీసుకున్నారు కదా.. అంటారా.. ? కాదు.. వారికి కూడా డ్యామేజ్ జరిగిందిలార్సెన్ అండ్ టూబ్రో.. షార్ట్‌గా ఎల్ అండ్ టీ.. దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రస్టేజీయస్ ప్రాజెక్టులు చేపట్టిన కంపెనీ.. దేశంలో ఎన్నో డ్యామ్‌లతో పాటు రోడ్లు, భవనాలు నిర్మించిన కంపెనీ ఎల్ అండ్ టీ.. ఈ ఏడాది మార్చితో ముగిసిన క్వార్టర్‌లో కూడా 4 వేల 396 కోట్ల నికర లాభాలను సాధించింది ఈ కంపెనీ.. గతేడాది మార్చి క్వార్టర్‌తో పోలిస్తే ఇది 10 శాతం ఎక్కువ.. బట్ ఇప్పుడా కంపెనీ ఓ రాష్ట్ర ప్రభుత్వానికి సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. కారణం కాళేశ్వరం ప్రాజెక్ట్..కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు ఓ లెటర్ వచ్చింది. అది ఉత్తరాఖండ్ ప్రాజెక్టుల అభివృద్ధి సంస్థ రాసిన లెటర్.. అందులో సూటిగా ఓ ప్రశ్న ఉంది. అదేంటంటే మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి కారణం ఎవరు? ఈ వివరాలను వీలైనంత త్వరగా తెలపగలరు. ఇది ఆ లెటర్ సారాంశం.. అదేంటి ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు ఏంటి లింక్ అనే కదా మీ డౌట్.. ఉంది.ఉత్తరాఖండ్‌లో గౌలా నదిపై జమ్రాని డ్యాం నిర్మించాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం ఫిబ్రవరి 26న టెండర్ పిలిచింది. ఇందులో 150.6 మీటర్ల ఎత్తుతో కాంక్రీటు గ్రావిటీ డ్యాం నిర్మాణతో పాటు.. ఇతర అనుబంధ పనులకు ఒడు టెండరు వేసింది. ఇక్కడి వరకు బాగానే ఉంది.. అయితే తాము ఇప్పటి వరకు చేపట్టిన ప్రాజెక్టులలో ఎలాంటి వైఫల్యాలు లేవని.. ఇది మా స్టాండర్డ్స్‌కు ఎగ్జాంపుల్ అని చెప్పింది ఒడు.. అంతేకాదు ఈ అఫిడవిట్‌తో పాటు మేడిగడ్డ బ్యారేజికి సంబంధించిన వివరాలను కూడా సమర్పించింది. ఎవరైనా చెప్పిందల్లా నమ్మేయరు కదా.. అది కూడా కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి.. ఎందుకంటే ప్రాజెక్ట్ ఘన కీర్తి గురించి ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రచారం జరిగింది. సో ఉత్తరాఖండ్ ప్రభుత్వం వెంటనే అలర్టైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇంజనీర్‌కు లెటర్ రాసింది. మేడిగడ్డ ప్రాజెక్ట్‌ను నిర్మించింది ఒడు అని న్యూస్‌లో చూశాం.. మరి ప్రాజెక్టు కుంగడానికి ఒడు కారణమా? అని ప్రశ్నించింది.క్వశ్చన్ సింపుల్‌గానే ఉంది.. కానీ దానికి ఆన్సర్ చెప్పడమే ఇప్పుడు కాస్త కంగారుగా ఉంది. ఎందుకంటే ఈ ప్రాజెక్టు వైఫల్యానికి కారణం ఎల్ అండ్ టీనా? లేక కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లా? అని తేల్చాల్సిన పని తెలంగాణ నీటి పారుదల శాఖపై పడింది. అదొక్కటే కాదు.. ఉత్తరాఖండ్ ప్రభుత్వం మరిన్ని ప్రశ్నలు కూడా సంధించింది. మేడిగడ్డ నిర్మాణానికి బాధ్యులైన కాంట్రాక్టు సంస్థ ఎవరు? సంయుక్త భాగస్వామ్యం అయితే ఎవరి వాటా ఎంత? బ్యారేజీ ప్రధాన స్ట్రక్చర్‌లో వైఫల్యం జరిగిందా? ఈ ఘటన నిర్మాణం సమయంలోనా లేక డిఫెక్ట్ లయబిలిటీ పిరియడ్‌లోనా? లేక ఆ తర్వాత జరిగిందా? ఈ వైఫల్యం విపత్తు వల్ల జరిగిందా? లేదా? అనేది కూడా నిర్ధారించాలని కోరింది ఉత్తరాఖండ్ ప్రభుత్వం..అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. అదేంటంటే.. ఇటీవలే కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్.. ప్రభుత్వానికి ఓ లెటర్ రాశారు. అందులో మేడిగడ్డ బ్యారేజీ పని పూర్తయినట్లు పొరపాటున పేర్కొన్నాము. ఈ తప్పును క్షమించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోరారు. దీంతోపాటు దెబ్బతిన్న బ్యారేజీని సొంత ఖర్చుతో బాగు చేయాల్సిన బాధ్యత.. ఏజెన్సీదేనని, లేకుంటే చర్యలు తీసుకోవడంతోపాటు జరిగిన నష్టాన్ని.. ఆ సంస్థ నుంచి వసూలు చేయాలని ఆ లేఖలో కోరారు ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్. అంటే ఇక్కడ ఒడు బాధ్యత వహించే అవకాశం కనిపిస్తోంది.సో ఇప్పుడు తెలంగాణ నీటి పారుదలశాఖ ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి ఎలాంటి ఆన్సర్ ఇస్తుంది అనేది కాస్త ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఆ సమాధానంపైనే ఒడు టెండర్ ఆధారపడి ఉన్నట్టు కనిపిస్తోంది.

నిజానికి ఎంతో చరిత్ర ఉన్న ఒడు చరిత్రలో ఓ మాయని మచ్చగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిలిచినట్టు కనిపిస్తోంది. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంతోనే కదా.. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆ కంపెనీ సామర్థ్యంపై అనుమానాలు పెరిగింది? అందుకే కదా ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం కంపెనీ మాటలను నమ్మకుండా.. తెలంగాణను వివరణ కోరింది. ఇటు బీఆర్‌ఎస్‌కే కాదు.. ఒడుకి కూడా కాళేశ్వరం ప్రాజెక్టు భస్మాసుర హస్తంగా మారినట్టు కనిపిస్తోంది పరిస్థితి.

## ఆలయంలో చోరీ

వికారాబాద్: వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన జుంటుపల్లి సీతారామ లయ దేవాలయ ఆవరణలోని ఆంజనేయ దేవాలయంలో చోరీ జరిగింది. దుండగులు హుండీ తాళం పగలగొట్టి హుండీ లోని నగదు ఆంజనేయుని వెండి కిరీటం ను అపహరించారు. ఈ దేవాలయంలో వరుస దొంగతనల సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు.

# ఇంపాక్ట్ ప్లేయర్‌పై చర్చ.. రవిశాస్త్రి, అశ్విన్ మద్దతు

చెన్నై: ప్రస్తుతం ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఓ చర్చనీయాంశమైంది. ఆ రూల్‌పై విమర్శలు వస్తున్నాయి. కానీ కొందరు సీనియర్లు మాత్రం ఆ రూల్‌ను సమర్థిస్తున్నారు.
మాజీ కోచ్ రవిశాస్త్రి, స్పిన్నర్ అశ్విన్ మాత్రం ఆ రూల్‌ను సమర్థించారు. ఇంపాక్ట్ ప్లేయర్లు ఉండడం వల్ల మ్యాచ్‌లను చాలా క్లోజ్‌గా ఫినిష్ చేయవచ్చు అన్న అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. నిజానికి గత సీజన్‌లోనే ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ప్రవేశపెట్టారు. కానీ ఈ ఎడిషన్‌లో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వల్ల ఆల్‌రౌండర్ల పాత్ర తగ్గిపోతుందని కొందరు నిపుణులు తెలిపారు.
ఎప్పుడైనా కొత్త రూల్స్ వస్తే, ఆ రూల్స్‌ను వ్యతిరేకించే వ్యక్తులు ఉంటారని శాస్త్రి పేర్కొన్నారు. కానీ 200, 190 స్కోర్లను కూడా ఛేజ్ చేస్తున్న వైనం చూస్తుంటే, అప్పుడు ఇంపాక్ట్ ప్లేయర్ల రూల్‌పై పునరాలోచిస్తారని శాస్త్రి తెలిపారు. కాలంతో పాటు గేమ్‌లో మార్పులు ఉంటాయని శాస్త్రి తెలిపారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మంచిదే అని, ఇతర క్రీడల్లోనూ మార్పులు జరుగుతున్నాయని, ఈ రూల్ వల్ల మ్యాచులు చాలా టైట్‌గా ఫినిష్ అవుతున్నట్లు శాస్త్రి తెలిపారు.
అశ్వినికి చెందిన యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ పర్మనెంట్ కాదు అని, దాన్ని ప్రయోగాత్మంగా మాత్రమే వాడుతున్నట్లు బీసీసీఐ



కార్యదర్శి జేషా తెలిపారు. ఆ రూల్ వల్ల ఇద్దరు భారతీయ క్రికెటర్లకు ఒకే మ్యాచ్‌లో ఆడే ఛాన్సు వస్తుందని ఆయన అన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను రోహిత్ శర్మ, అక్షర్ పటేల్, ముఖేశ్ కుమార్‌లు వ్యతిరేకించారు. ఆ రూల్‌పై వాళ్లు నిరుత్సాహాన్ని ప్రదర్శించారు.
ఆ రూల్ ఆల్ రౌండర్ల ఎదుగుదలను దెబ్బతీస్తుందని, ఎందుకంటే క్రికెట్ 11 మంది ఆటగాళ్లతో ఆడుతారని, 12 మందితో కాదు అని ఇటీవల రోహిత్ తెలిపాడు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌కు తానేమీ అభిమానిని కాదు అని, ఆటలో మజా రావడం కోసం పెద్ద మార్పును చేయడం సరికాదు అని రోహిత్ పేర్కొన్నాడు.

# ఇష్టం లేకున్నా హార్ధిక్ పాండ్యాను టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక చేశారా?



ముంబై: అమెరికాలో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌కు .. హార్దిక్ పాండ్యా ను వైస్ కెప్టెన్ పాత్రలో ఎంపిక చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా ఆడుతున్న హార్దిక్ విషయంలో.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ విముఖతతో ఉన్నట్లు తెలిసింది. ఓ మీడియాలో వచ్చిన కథనం ప్రకారం.. బీసీసీఐకి కానీ, రోహిత్‌కు కానీ.. హార్దిక్‌ను టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక చేయాలన్న ఉద్దేశం లేదని తెలిసింది.
ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్న హార్దిక్ ఈ సీజన్‌లో పెద్దగా పర్ఫార్మ్ చేయలేకపోయాడు. 13 మ్యాచుల్లో అతను 144 స్ట్రయిక్ రేటుతో 200 రన్స్ చేశాడు. 11 వికెట్లు కూడా తీసుకున్నాడు. అయితే వత్తిడిలోనే హార్దిక్ పాండ్యాను టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక చేసినట్లు మీడియా రిపోర్టు పేర్కొన్నది. ఇక టీ20 వరల్డ్‌కప్ తర్వాత రోహిత్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పే అవకాశాలు ఉన్నట్లు కూడా వెల్లడించింది. ఫామ్‌లో లేకున్నా హార్దిక్‌ను ఎందుకు ఎంపిక చేశారన్న ప్రశ్నలకు ఓ మీడియా సమావేశంలో అగార్కర్ సమాధానం ఇస్తూ.. హార్దిక్ లాంటి ట్యాలెంట్ ఆటగాడి స్థానంలో మరో ప్లేయర్‌ను తీసుకునే ఛాన్స్ సెలక్షన్ కమిటీకి దక్కలేదని పేర్కొన్నారు.

# రేసు రసవత్తరం!.. కీలక దశకు చేరినా ఖరారు కాని ప్లేఆఫ్స్ బెర్తులు

**- 7 మ్యాచ్‌లే మిగిలున్నా ఖరారు కాని ప్లేఆఫ్స్ బెర్తులు**
**- పోటీలో 6 జట్లు 3 స్థానాలు**
**- టాప్-4లో నిలిచేదెవరు?**



నెలన్నర రోజులుగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్-17) కీలక దశకు చేరుకుంది. లీగ్ స్టేజీలో ఏడు మ్యాచ్‌లే మిగిలున్న ఈ టోర్నీలో ఇప్పటివరకు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మాత్రమే అధికారికంగా ప్లేఆఫ్స్ బెర్తును ఖరారుచేసుకుంది. మిగిలిన మూడు స్థానాల కోసం ఏకంగా ఆరు జట్లు రేసులో ఉన్నాయి. నాకౌట్ దశకు చేరే ఆ మూడు జట్లపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.
ఢిల్లీ: ఏడు మ్యాచ్‌లు.. ఆరు జట్లు.. మూడు బెర్తులు..! ఐపీఎల్-17లో సోమవారం కోల్‌కతా నైట్ రైడర్స్-గుజరాత్ టైటాన్స్ (జీటీ) మ్యాచ్ రద్దు అయ్యేసరికి ఉన్న సమీకరణం. అహ్మదాబాద్‌లో వర్షం కారణంగా కేకేఆర్-జీటీ మ్యాచ్ రద్దవడంతో ప్లేఆఫ్స్ రేసు నుంచి గుజరాత్ అధికారికంగా నిష్క్రమించినా రాజస్థాన్, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ, లక్నో ఇంకా పోటీలోనే ఉన్నాయి. మరి టాప్-4లో నిలవాలంటే ఏ జట్టుకు అవకాశాలున్నాయి..? ఆరింటిలో ప్లేఆఫ్స్ వెళ్లే ఆ మూడు జట్లు ఏవి..?

**రాజస్థాన్ రాయల్స్..**
సీజన్ ఆరంభంలో వరుస విజయాలతో అందరికంటే ముందే ప్లేఆఫ్స్ బెర్తు దక్కించుకుంటుందనుకున్న రాజస్థాన్ రెండో దశ నుంచి తడబడుతోంది. అయినా పాయింట్ల పట్టికలో 16 పాయింట్లతో ఆ జట్టు రెండో స్థానంలో ఉంది. నెట్ రన్ రేట్ (౦0.349) కూడా మెరుగ్గానే ఉంది. శాంసన్ సేనకు మరో రెండు మ్యాచ్‌లు మిగిలున్నాయి. నేడు (మంగళవారం) ఢిల్లీ-లక్నో మధ్య జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ గెలిస్తే రాజస్థాన్ బెర్తును ఖాయం చేసుకున్నట్టే. ఒకవేళ లక్నో గెలిచినా రాయల్స్ తర్వాతి రెండు మ్యాచ్‌లలో ఒకటి నెగ్గితే ఆ జట్టు నాకౌట్ దశకు చేరుతుంది.

**చెన్నై సూపర్ కింగ్స్..**
రెండ్రోజుల క్రితం రాజస్థాన్‌తో మ్యాచ్ గెలవడం చెన్నై ఆశలను సజీవంగా ఉంచింది. ఏడు విజయాలు 14 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్న సీఎస్‌కే.. ౦0.528 రన్‌రేట్‌తో మెరుగైన స్థానంలోనే ఉంది. ఆ జట్టు చివరి లీగ్ మ్యాచ్‌ను ఈనెల 18న బెంగళూరుతో ఆడాల్సి ఉంది. ఈ పోరులో నెగ్గితే సీఎస్‌కే ఖాతాలో 16 పాయింట్లు చేరతాయి. ఒకవేళ ఓడినా హైదరాబాద్, లక్నో జట్లు తమ తదుపరి మ్యాచ్‌లలో ఓడితే ప్లేఆఫ్స్ చేరే అవకాశముంటుంది.

**సన్‌రైజర్స్ హైదరాబాద్..**
ఉప్పల్‌లో లక్నోపై భారీ విజయం హైదరాబాద్‌కు కలిసొచ్చింది. ఎస్ఆర్‌హెచ్ ఖాతాలో 14 పాయింట్లు ఉండగా ఆ జట్టు మరో 2 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండింటిలో ఒక్కటి గెలిచినా హైదరాబాద్ టాప్-4లో నిలుస్తుంది. రెండూ గెలిస్తే టాప్-2కు వెళ్లే అవకాశం లేకపోలేదు. అలాకాకుండా రెండు మ్యాచ్‌లలో ఓడితే మాత్రం చెన్నై, బెంగళూరు (సీఎస్‌కేపై గెలిస్తే), లక్నో.. ఎస్ఆర్‌హెచ్‌ను అధిగమించే ప్రమాదమూ పొంచిఉంది.

**రాయల్ చాలెంజర్స్ బెంగళూరు..**
ఈ సీజన్ తొలి దశలో వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడి అసలు అందరికంటే ముందే బిస్తరు సర్దేస్తుందనుకున్న ఆర్సీబీ అనూహ్యంగా ప్లేఆఫ్స్ రేసులోకి దూసుకురావడం ఆశ్చర్యమే. వరుసగా ఐదు విజయాలతో 12 పాయింట్లు ఖాతలో ఉన్న బెంగళూరు.. 18న సొంతగడ్డపై చెన్నైని ఢీకొనాల్సి ఉంది.
ఈ మ్యాచ్‌లో బెంగళూరు మొదట బ్యాటింగ్ చేస్తే చెన్నైని 18 పరుగుల తేడాతో ఓడించాలి. ఒకవేళ ఛేదనకు దిగాల్సి వస్తే లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడు మెరుగైన రన్‌రేట్‌తో ఆర్సీబీ సైతం ప్లేఆఫ్స్ రేసులోకి వస్తుంది. అయితే అంతకంటే ముందే.. హైదరాబాద్, లక్నో తాము తర్వాత ఆడబోయే మ్యాచ్‌లలో గెలిస్తే బెంగళూరుకు మరోసారి వామహస్తమే.

**ఢిల్లీ క్యాపిటల్స్..**
బెంగళూరు చేతిలో ఓటమి ఢిల్లీని దారుణంగా దెబ్బతీసింది. అనధికారికంగా ఆ జట్టు టాప్-4 రేసులో లేకున్నా.. లక్నోతో మ్యాచ్‌లో గెలిచి లక్నో, హైదరాబాద్ తమ మిగిలిగిన మ్యాచ్‌లలో ఓడితే అప్పుడు ఢిల్లీకి అవకాశముంటుంది.

**లక్నో సూపర్ జెయింట్స్..**
హైదరాబాద్‌తో పరాజయం లక్నో ప్లేఆఫ్స్ అవకాశాలకు అడ్డుకట్ట వేసింది. పాయింట్ల పట్టికలో ఏడో స్థానం (12 పాయింట్లు)లో ఉన్న రాహుల్ సేన.. మరో రెండు మ్యాచ్‌లలో గెలిస్తే 16 పాయింట్లకు చేరుతుంది. అది కూడా భారీ తేడాతో గెలిచి నెట్ రన్ రేట్ (ప్రస్తుతం -0.769) మెరుగుపరుచుకోవాలి. అదే సమయంలో హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ మ్యాచ్‌లలో పరాభవాలు ఎదుర్కుంటే లక్నోకు ఛాన్స్ ఉంటుంది.

# వరుణ దేవా ఎంత పని జేస్తివి.. ప్లేఆఫ్స్ రేసు నుంచి గుజరాత్ ఔట్.. ఆర్‌సీబీకి ప్లస్సా, మైనస్సా?




ఐపీఎల్ 17వ సీజన్‌లో ప్లే ఆఫ్స్ సమరం రసవత్తరంగా మారింది. ఇప్పటికే రేసు నుంచి ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ తప్పుకోగా తాజాగా ఆ జాబితాలో గుజరాత్ టైటాన్స్ వచ్చి చేరింది.
సోమవారం అహ్మదాబాద్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో గుజరాత్ ఇంటి ముఖం పట్టింది. వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడలేదు. దీంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేసి కోల్‌కతా, గుజరాత్ లకు ఒక్కో పాయింట్ కేటాయించారు. కేకేఆర్ మినహా మరే జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్‌లో చోటు దక్కించుకోలేదు.
ఇక 16 పాయింట్లతో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు అడుగుదూరంలో నిలిచింది. రెండు మ్యాచుల్లో కనీసం ఒక్క మ్యాచ్‌లో గెలిచినా కూడా ఎలాంటి సమీకరణం లేకుండా ఆర్ఆర్ జట్టు ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతుంది. ఇక మిగిలిన రెండు స్థానాల కోసం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు పోటీపడుతున్నాయి.

**ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ చేరాలంటే..?**
ఇప్పటి వరకు ఆర్‌సీబీ 13 మ్యాచులు ఆడింది. ఆరు మ్యాచుల్లో గెలిచింది. 12 పాయింట్లతో పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఆ జట్టు నెట్‌రన్‌రేటు ౦0.387గా ఉంది. తన చివరి మ్యాచ్‌ను చెన్నైతో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ మొదట బ్యాటింగ్ చేస్తే సీఎస్‌కేను 18 పరుగుల తేడాతో ఓడించాలి. లేదా చెన్నై లక్ష్యాన్ని నిర్దేశిస్తే దాన్ని 18.1 ఓవర్లలోనే అందుకోవాల్సి ఉంటుంది. అప్పుడు సీఎస్‌కే కంటే మెరుగైన నెట్‌రన్ సాధించి ప్లే ఆఫ్స్ లో అడుగుపెడుతోంది. అదే సమయంలో ఎస్ఆర్‌హెచ్, లక్నో జట్లు తమ చివరి రెండు మ్యాచుల్లో కనీసం ఒక్కటి అయినా ఓడిపోవాల్సి ఉంటుంది.
అటు చెన్నై ఆర్‌సీబీ పై విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్‌లో అడుగుపెడుతుంది. అదే సమయంలో ఎస్ఆర్‌హెచ్, లక్నో జట్లు తమ ఆఖరి రెండు మ్యాచుల్లో కనీసం ఒక్కటి అయినా ఓడిపోవాల్సి ఉంది.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ?**
12 మ్యాచుల్లో ఏడు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది సన్‌రైజర్స్ హైదరాబాద్. మిగిలిన రెండు మ్యాచుల్లో గెలిస్తే ప్లే ఆఫ్స్ లో అడుగుపెడుతుంది. అదే సమయంలో లక్నో గనుక తమ చివరి రెండు మ్యాచుల్లో గెలిచి, చెన్నై ఆఖరి మ్యాచ్‌లో విజయం సాధిస్తే.. అన్ని జట్లు 16 పాయింట్లతో ఉంటాయి. అప్పుడు నెట్‌రన్‌రేటు కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి ఎస్ఆర్ఎస్ మిగిలిన రెండు మ్యాచుల్లో భారీ తేడాతో గెలిచి నెట్ రన్ రేటును మెరుగుపరచుకోవాల్సి ఉంది.

**కీలక మ్యాచ్..**
ఢిల్లీ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు నేడు (మే 14న) తలపడనున్నాయి. ఇరు జట్లు చెరో 12 పాయింట్లతో ఉన్నాయి. ఢిల్లీకి ఇదే ఆఖరి మ్యాచ్ కాగా.. లక్నో మరో మ్యాచ్ ముంబైతో ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ ఓడిపోతే ఇంటికి వెళ్లాల్సిందే. అదే గెలిస్తే మాత్రం ప్లే ఆఫ్స్ వెళ్లేందుకు కొంచెం ఛాన్సుంది. అప్పుడు ఎస్ఆర్‌హెచ్, చెన్నైలు తమ మిగిలిన మ్యాచుల్లో ఓడిపోవాలి. అప్పుడు నెట్‌రన్ మెరుగ్గా ఉన్న జట్లుకు అవకాశం ఉంది. అటు లక్నో పరిస్థితి అలాగే ఉంది. ఢిల్లీ, ముంబై జట్లను ఓడించాల్సి ఉంది. అదే సమయంలో సీఎస్‌కే, సన్‌రైజర్స్ మిగిలిన మ్యాచుల్లో ఓడిపోవాల్సి ఉంది. వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడంతో గుజరాత్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఆఖరి మ్యాచులో గెలిచినా కూడా ఆ జట్టు ఖాతాలో 13 పాయింట్లే ఉంటాయి. ఇప్పటికే నాలుగు జట్లు 14 పాయింట్లు కలిగి ఉన్నాయి. ఆర్‌సీబీ చివరి మ్యాచ్‌లో గెలిస్తే ఆ జట్టు ఖాతాలో 14 పాయింట్లు వచ్చి చేరతాయి. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న అన్ని జట్లకు వర్షం వల్ల గుజరాత్ వర్సెస్ కేకేఆర్ జట్ల మధ్య మ్యాచ్ రద్దు కావడం కలిసొచ్చింది.

# టీమిండియా హెడ్ కోచ్ పదవికి బీసీసీఐ దరఖాస్తుల ఆహ్వానం



న్యూఢిల్లీ: టీమిండియా పురుషుల క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని బీసీసీఐ సోమవారం ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ప్రధాన కోచ్ బాధ్యతలను రాహుల్ ద్రావిడ్ నిర్వర్తిస్తున్నాడు. అయితే జూన్ చివరి నాటికి అతని పదవీకాలం ముగియనున్నది. అమెరికాలో జరిగే టీ20 వరల్డ్‌కప్ అతనికి చివరి టోర్నీ కానున్నది. అయితే హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 27 చివరి తేదీ. మీడియా ప్రకటనలో బీసీసీఐ ఈ విషయాన్ని తెలిపింది.
సెలక్షన్ ప్రక్రియలో అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించనున్నామని, ఆ తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఉంటాయని, అభ్యర్థులను షార్ట్‌లిస్టు చేస్తామని ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఎంపికైన హెడ్ కోచ్ జూలై ఒకటో తేదీ నుంచి బాధ్యతలను చేపడుతాడు. 2027, డిసెంబర్ 31వ తేదీ వరకు కొత్త కోచ్ తన బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
అభ్యర్థి వయసు 60 ఏళ్ల లోపు ఉండాలి. కనీసం అతను 30 టెస్టు మ్యాచ్‌లు, 50 వన్డేలు ఆడి ఉండాలి. టెస్టు మ్యాచ్‌లు ఆడే జట్టుకు కనీసం రెండేళ్లూ పూర్తి స్థాయి సభ్యుడిగా ఉండి ఉండాలి. ఒకవేళ రాహుల్ ద్రావిడ్ మళ్లీ కోచ్ పదవిలో కొనసాగాలనుకుంటే, ఆయన కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని బీసీసీఐ కార్యదర్శి జే షా తెలిపారు. లాంగ్ టర్మ్ కోచ్ కోసం ఎదురుచూస్తున్నామని, కనీసం మూడేళ్లు కోచింగ్ బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుందని ఇటీవల షా వెల్లడించారు.
జూలైలో శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌తో కొత్త కోచ్ బాధ్యతలు మొదలవుతాయి. ఆ తర్వాత స్వదేశంలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో సిరీస్‌లు ఉంటాయి. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా వెళ్తారు. 2025లో పాకిస్థాన్‌లో చాంపియన్స్ ట్రోఫీ ఉంటుంది. ఆ తర్వాత ఏడాది ఇండియా, శ్రీలంక దేశాలు టీ20 వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 2027లో సౌతాఫ్రికాలో జరగనున్న వన్డే వరల్డ్‌కప్‌కు కూడా కొత్త కోచే ఉంటాడు. కోహ్లీ, రోహిత్ కెరీర్‌లు దగ్గరపడుతున్న నేపథ్యంలో.. కొత్త కోచ్ ఆ ఇద్దర్ని స్థానాలను ఫిక్స్ చేయాల్సిన బాధ్యతలను తీసుకోవాల్సి ఉంటుంది.

# టీ20 ప్రపంచకప్‌నకు ముందే టీమిండియాలో టెన్షన్.. ట్రోఫీకి అడ్డుగా 10మంది ప్లేయర్లు..



టీ20 ప్రపంచకప్‌నకు ముందు టీమిండియాకు ఓ బ్యాడ్ న్యూస్ రాబోతోంది. ప్రపంచకప్ గెలుపు కరువును అంతం చేసే బాధ్యతను సెలక్టర్లు అప్పగించిన 15 మంది ఆటగాళ్లలో చాలా మంది ఇప్పుడు ఐపీఎల్‌లో పేలవమైన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నారు.
ఏప్రిల్ 30న జట్టు ఎంపిక జరిగిన రెండు వారాల్లోనే చాలా మంది ఆటగాళ్ల పేలవ ఫామ్ తలనొప్పిగా మారింది. ఇందులో స్వయంగా కెప్టెన్ రోహిత్ శర్మ పేరు కూడా ఉండడంతో ఫ్యాన్స్‌లోనూ ఆందోళన మొదలైంది.

**కెప్టెన్ రోహిత్ ఫాంపై ఆందోళన..**
టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్‌తో పరుగుల కరవు నెలకొంది. జట్టు ప్రకటించినప్పటి నుంచి శర్మ 4 మ్యాచ్‌లు ఆడి మొత్తం 38 పరుగులు చేశాడు. కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో 24 బంతుల్లో 19 పరుగులు చేయడంతో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రోహిత్ స్పిన్ బౌలింగ్‌లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. అతని ఓపెనింగ్ భాగస్వామి యశస్వి జైస్వాల్ బ్యాట్ కూడా ఇబ్బందులు పడుతున్నాడు. ఎంపిక తర్వాత యశస్వి 3 మ్యాచ్‌ల్లో 95 పరుగులు చేశాడు. ఫాస్ట్ బౌలర్ల వల్ల జైస్వాల్ చాలా ఇబ్బంది పడ్డాడు.

**ఆల్ రౌండర్ల ఫామ్ కూడా..**
వరల్డ్ కప్ జట్టులో నలుగురు ఆల్ రౌండర్లను ఎంపిక చేయడం ద్వారా టీమ్ ఇండియా వార్తల్లో నిలిచింది. కానీ, ఇప్పుడు వారి నిరాశాజనక ప్రదర్శన కారణంగా జట్టు ఆందోళన చెందుతోంది. వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఏప్రిల్ 30 నుంచి 4 మ్యాచ్‌లు ఆడాడు. బ్యాట్‌తో 3 పరుగులు మాత్రమే జోడించాడు. బౌలింగ్‌లో ఒకే అనిపిస్తున్నాడు. ఎంపికకు ముందు శివమ్ దూబే చూపిన రిథమ్.. ఒక్కసారిగా పడిపోయింది. ఈ వ్యవధిలో దూబే 4 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను రెండుసార్లు ఖాతా తెరవలేకపోయాడు. ‘సర్’ జడేజా ఆల్ రౌండ్ పేలవ ప్రదర్శన ‘తలనొప్పి’గా మారింది. జడేజా 4 మ్యాచ్‌ల్లో 67 పరుగులు చేసి 3 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు.

**ఆందోళన పెంచుతోన్న వికెట్ కీపర్లు..**
ఐపీఎల్ 2024ను అద్భుతంగా ప్రారంభించిన సంజూ శాంసన్.. టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్న తర్వాత ఫామ్‌ను కోల్పోయాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 101 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతని సహచర వికెట్ కీపర్ రిషబ్ పంత్ కూడా రాణించలేకపోయాడు. పంత్ కేవలం 1 మ్యాచ్ మాత్రమే ఆడి 15 పరుగులు చేశాడు.

**స్పెషలిస్ట్ బౌలర్లపై ఒత్తిడి..**
స్పిన్ జోడీ కుల్‌దీప్, చాహల్‌ల ఫాం కూడా అంతంతమాత్రంగానే ఉంది. కుల్దీప్ 2 మ్యాచ్‌ల్లో 3 వికెట్లు తీయగా, చాహల్ 3 మ్యాచ్‌ల్లో 2 వికెట్లు తీశాడు. ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ కూడా చాలా సాధారణ ప్రదర్శన చేస్తున్నాడు. మూడు మ్యాచ్‌లలో కేవలం 4 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు.

**సత్తా చాటిన ఐదుగురు ఆటగాళ్లు..**
పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియాకు ఐదుగురు ఆటగాళు మాత్రం కొంత ఊరటనిచ్చారు. ఏప్రిల్ 30 నుంచి ఇప్పటి వరకు 3 మ్యాచ్‌లు ఆడిన విరాట్ కోహ్లీ 161 పరుగులు చేసి అభిమానులకు భరోసా ఇచ్చాడు. టీ-20 ఇంటర్నేషనల్‌లో, నంబర్ 1 బ్యాట్స్‌మెన్ సూర్యకుమార్ యాదవ్ 4 మ్యాచ్‌లలో 169 పరుగులు చేయడం ద్వారా తన అద్భుతమైన లయతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో బుమ్రాకు సాటి ఎవరూ లేరని నిరూపించుకున్నాడు. బుమ్రా 4 ఇన్నింగ్స్‌లలో 5 వికెట్లు తీసి బ్యాట్స్‌మెన్‌పై ఉచ్చు బిగించగా, అక్షర్ పటేల్ కూడా పోరాట ఇన్నింగ్స్‌లు ఆడి వికెట్లు తీసి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాడు. మహ్మద్ సిరాజ్ కూడా మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. సిరాజ్ 4 మ్యాచ్‌లలో 6 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లలో కూడా బాగా బౌలింగ్ చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**